01ATP02F.qxd:01ATP02F.qxd 03/06/26 12:00 AM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 03 జూన్ 2026 పేజీలు : 04

యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు విడిపోయిన బోగీలు

యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు విడిపోయిన బోగీలు

విడిపోయిన జాయింట్

పరిశీలిస్తున్న అధికారులు

గుత్తి, జూన్ 2 ప్రభాతవార్త

గుత్తి రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం-1 నుండి బయలుదేరిన యశ్వంత్‌పూర్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలుకు రెండు బోగీల నడుమ ఉన్న లాకులు విడిపోవడంతో రైలును అత్యవసర పరిస్థితుల్లో నిలిపివేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. యశ్వంత్‌పూర్ నుండి కటీహార్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు (నెంబర్ 06571) మంగళవారం గుత్తి రైల్వే స్టేషన్‌లోని ఒకటవ నెంబర్ ప్లాట్‌ఫారంకు చేరుకుంది. రైలు స్టేషన్ దాటి స్టార్టర్ సిగ్నల్ దాటుతున్న నేపథ్యంలో ఎస్ 6, ఎస్ 7 బోగిల మధ్య ఉన్న జాయింట్ స్క్రూ కప్లింగ్ విడిపోయాయి.. అప్రమత్తమైన లోకో పైలట్ గమనించి రైల్వే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో టెక్నీషియన్, రైల్వే సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. మరమ్మతుల అనంతరం రైలు 35 నిమిషాల పాటు ఆలస్యంగా బయలుదేరింది. ఈ సంఘటనపై రైల్వే అధికారులు విచారణ చేపట్టారు. సాంకేతిక లోపం కారణంగా జరిగిందా...లేదా మరో కారణంగా జరిగిందా...అన్న విభిన్న కోణాల్లో అధికారులు దర్యాప్తు చేపట్టారు.

టిడిపి కేంద్ర కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పాల్గొన్న ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ

ఎస్ ఐ ఆర్ లో పాల్గొన్న ఎంపీ బీకే పార్థసారథి,ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, సామకోటి ఆదినారాయణ

పెనుకొండ జూన్2ప్రభాతవార్త

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వర్క్‌షాపులో హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పులివెందుల నియోజకవర్గ అబ్జర్వర్ సామకోటి ఆదినారాయణలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఓటరు జాబితాల ప్రత్యేక పరిశీలన, క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజలతో మరింత సమర్థవంతమైన అనుసంధానం, ప్రభుత్వ సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే కార్యాచరణ పై విస్తృతంగా చర్చించడం జరిగిందని,రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే దిశగా సమన్వయంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారని సామకోటి ఆదినారాయణ వార్త ప్రతినిధికి సెల్ఫోన్ ద్వారా తెలిపారు.

కాంగ్రెస్ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన కర్ణాటక రాజ్యసభ స్థానాలు

- రాజ్యసభ రేసులో కాంగ్రెస్ నేతలు వైఎస్ షర్మిల, ఎన్ .రఘువీరారెడ్డి - కర్ణాటక కోటా లో సీటు దక్కేనా?

అనంతపురం, జూన్ 2, (ప్రభాతవార్త బ్యూరో)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కీలక కాంగ్రెస్ నేతలుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల, సిడబ్ల్యుసి సభ్యుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి ల పేర్లు రాజ్యసభ స్థానాల సీట్ల విషయంలో కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరంగా చర్చ జరుగుతోంది. కర్ణాటక రాష్ట్రంలో ఖాళీ పడే రాజ్యసభ స్థానాల్లో ఆంధ్ర కాంగ్రెస్ నేతలకు ఒకటి ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. వైయస్ షర్మిల ఇటీవల కాంగ్రెస్ ఆగ్రనేతలను కలవడంతో రాజ్యసభ సీటు షర్మిలకు ఇచ్చే అవకాశం ఉందని సోషల్ మీడియాలో బలంగా ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో ఇటు ఆంధ్రాలోను, కర్ణాటకలోనూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన సేవలకు గుర్తింపుగా సిడబ్ల్యుసి సభ్యుడు ఎన్ రఘువీరారెడ్డి పేరు కూడా కాంగ్రెస్ అధిష్టానం వర్గం పరిశీలిస్తున్నట్లు తెలియ వచ్చింది. కాంగ్రెస్ అగ్ర నేతలతో రఘువీరారెడ్డి కి ఉన్న సంబంధాలను కాంగ్రెస్ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. అదే సమయంలో కర్ణాటక రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా వైయస్ షర్మిల పేరును ప్రతిపాదించే అవకాశం లేకపోలేదని కూడా కాంగ్రెస్ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ పరిస్థితుల్లో కర్ణాటకలో ఖాళీ పడే రాజ్యసభ స్థానాల్లో వైయస్ షర్మిల, ఎన్.రఘువీరారెడ్డికి అవకాశం ఇస్తారా లేదా అన్నది కొద్దిరోజుల్లో తేరే అవకాశం ఉంది. కర్ణాటకలో డి .కే శివకుమార్ నేతృత్వంలో క్యాబినెట్ కూర్పు పూర్తి అయిన తర్వాత ఈ విషయం చర్చకు వచ్చే అవకాశం ఉంది. కర్ణాటకలో కూడా పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజ్యసభ స్థానాలకు రేసులో ఉండడం, కర్ణాటక మాజీ సీఎం సిద్ధరామయ్య లేదా ఆయన సతీమణికి రాజ్యసభ స్థానం ఇవ్వాలని ప్రతిపాదన కూడా కాంగ్రెస్ అధిష్టానం వద్ద ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆంధ్ర కాంగ్రెస్ అగ్ర నేతలకు రాజ్యసభ సీట్లు ఎవరికి వస్తాయి? పార్టీ అధిష్టాన వర్గం ఎవరి వైపు ముగ్గు చూపుతుందని ఆసక్తికరంగా ఉంది.దేశవ్యాప్తంగా ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాల భర్తీకి ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో రాజకీయ సమీకరణలు ఆసక్తిగా మారాయి. 2024 శాసనసభ లోక్‌సభ ఎన్నికలకు ముందు ఏపీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే బాధ్యతను భుజాన వేసుకున్న వైఎస్ షర్మిల, ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లను కలిశారు. గతంలో ఆమె కాంగ్రెస్‌లో తన పార్టీని విలీనం చేసిన సమయంలో, అధిష్టానం ఆమెకు రాజ్యసభ సీటు ఇస్తామని హామీ ఇచ్చినట్లు పార్టీ వర్గాల సమాచారం. ఏపీలో కాంగ్రెస్‌కు ఎమ్మెల్యేల బలం లేకపోవడంతో, కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున అక్కడి నుండి ఆమెను ఎగువ సభకు పంపాలని షర్మిల కోరుతున్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో ఉన్న మంచి సంబంధాలు కూడసంబంధాలు కలిసి వచ్చే అంశంగా కనిపిస్తోంది.



రేసులోకి సీనియర్ నేత రఘువీరారెడ్డి ?

మరోవైపు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నేత, మాజీ పీసీసీ అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డి పేరు కూడా కర్ణాటక కోటా రేసులోకి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నో ఏళ్ల పనిచేసే 2014, 2019 ఎన్నికలను కూడా పార్టీ తరఫున నిర్వహించారు. కర్ణాటక సరిహద్దుల్లో శ్రీ సత్యసాయి జిల్లా మలచిన ప్రాంతానికి చెందిన రఘువీరారెడ్డి గత ఎన్నికల సమయంలో కర్ణాటకలో పలు జిల్లాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున ప్రచారం చేసి పలువురు అభ్యర్థుల విజయం కోసం పనిచేశారని గుర్తింపు ఉంది. ఎమ్మెల్యేగా, మంత్రిగా సుదీర్ఘకాలం పనిచేయడంతో పాటు ఏపీ పీసీసీ అధ్యక్షునిగా రెండుసార్లు పనిచేసిన అనుభవం ఉండడం, ఇతర పార్టీలకు వెళ్లకుండా కాంగ్రెస్ లోనే కొనసాగుతున్నడం రఘువీరాడికి ప్లస్ పాయింట్ గా ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా కర్ణాటక నుంచి రఘువీరాడిని రాజ్యసభకు పంపి అవకాశం ఉందని బలంగా ప్రచారం కాంగ్రెస్ వర్గాల్లో కొనసాగుతూ వచ్చింది.ప్రస్తుతం సిడబ్ల్యుసి సభ్యునిగా ఉన్న రఘువీరారెడ్డికి కర్ణాటక కోటాలో రఘువీరారెడ్డికి బంపర్ ఆఫర్ ఇచ్చే అవకాశం లేకపోలేదని ప్రచారం కూడా సాగుతోంది. ఇదే సమయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి కుమార్తెగా, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోదరిగా రాజకీయాల్లోకి వచ్చిన షర్మిల, తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉంది. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపన సమయంలో జగన్ జైలుకు వెళ్లినప్పుడు, దాదాపు 3,000 కిలోమీటర్ల మేర సుదీర్ఘ పాదయాత్ర చేసి పార్టీని ప్రజల్లో సజీవంగా ఉంచారు అని అప్పట్లో బలంగా ప్రచారం ఉండేది. గతంలో. తెలంగాణ రాజకీయాల్లో అడుగుపెట్టి వైఎస్సార్ తెలంగాణ పార్టీ ని స్థాపించి, అక్కడ కూడా సుమారు 3,800 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. జనవరి 2024 లో తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసిన అనంతరం, ఆమెను అధిష్టానం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నియమించింది. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో పలు స్థానాలకు అభ్యర్థులను నిలిపింది. అయితే షర్మిల అధ్యక్షులుగా ఉన్న సమయంలో, అంతకుముందు ఎన్. రఘువీరారెడ్డి అధ్యక్షుడుగా ఉన్న సమయంలో కూడా కాంగ్రెస్ తరపున ఇక్కడ ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలవలేదు. వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్లో వైసీపీ ఆవిర్భావం తర్వాత వివిధ కారణాల వల్ల కాంగ్రెస్ పార్టీ పరిస్థితి బలహీనంగా తయారయింది. అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ కోలుకోలేని దెబ్బ తగిలింది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ అధిష్టాన వర్గం పలు ప్రయోగాలు చేస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రాజ్యసభ కు వైయస్ షర్మిల లేదా రఘువీరాడిని పంపి ఆంధ్రప్రదేశ్లో పార్టీ బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందా లేదా అన్నది వేచి చూడాల్సిందే.కర్ణాటక స్థానిక కాంగ్రెస్ నేతలు "బయటి వ్యక్తులకు" సీట్లు ఇవ్వద్దని ఒత్తిడి తెస్తున్నప్పటికీ, ఏపీలో పార్టీ పునరుజ్జీవనానికి ఈ ఇద్దరిలో ఒకరిని పార్లమెంట్‌కు పంపడం అవసరమని కాంగ్రెస్ హైకమాండ్ ఆలోచిస్తోందని, జూన్ 8 నామినేషన్ల గడువు ముగిసేలోగా ఈ సస్పెన్స్‌కు తెరపడనుంది అని తెలుస్తోంది..

రాయదుర్గం-తుమకూరు రైల్వే మార్గం పావగడ వరకు పూర్తి

- దొడ్డవళ్లి పావగడ మధ్య అన్ని చెకింగ్ లు పూర్తి - త్వరలో పావగడవరకు రైలు పాడిగింపు కోసం నేతల యత్నాలు

(శతాబ్దపు కల నుంచి వాస్తవం వైపు కళ్యాణదుర్గం ప్రత్యేక కథనం)

కళ్యాణదుర్గం, జూన్ 2 ప్రభాత వార్త

రాయదుర్గం-తుమకూరు రైల్వే మార్గం కేవలం ఒక రైల్వే ప్రాజెక్టు మాత్రమే కాదు. దాదాపు శతాబ్దకాలంగా రాయలసీమ-దక్షిణ కర్ణాటక ప్రాంత ప్రజలు కలలుగన్న అభివృద్ధి రహదారిగా దీనిని పరిగణిస్తారు. గుంతకల్లు రైల్వే డివిజన్ కేంద్రంగా ఉన్న రోజుల్లోనే గుంతకల్లు-రాయదుర్గం-మడకశిర-పావగడ-తుమకూరు మార్గంపై ఆలోచన లు జరిగినట్లు స్థానిక పెద్దలు, రైల్వే ఉద్యమకారులు చెబుతున్నారు. అప్పట్లో కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రతినిధిగా ఉన్న మంత్రి లక్ష్మీదేవి, రైల్వే బోర్డు కమిటీ సభ్యుడుగా ఉన్న అపర్ణ నరసింహులు, మరికొందరు ఈ రైలు మార్గం కోసం ప్రయత్నాలు సాగించారు. అయితే ఆ కాలంలో ప్రయాణికుల సంఖ్య, ఆర్థిక సాధ్యత, బ్రిటిష్ పాలన అనంతర ప్రాధాన్యతల కారణంగా ప్రతిపాదనలు ఫైళ్లకే పరిమితమయ్యా యి. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా నీలకంఠాపురం రఘువీరారెడ్డి, 2009లో పోటీ చేసి గెలుపొంది వ్యవసాయ రెవెన్యూ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన సందర్భంలో కళ్యాణదుర్గం అభివృద్ధికి బాటలు వేశారు. కళ్యాణదుర్గం కరువుకు శాశ్వత పరిష్కారంగా జీడిపల్లి నుండి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే బృహత్ పథకానికి ఆయన సారథ్యంలోని రూపకల్పన జరిగింది. తిమ్మసముద్రం వద్ద 1100 ఎకరాల భూమిని పారిశ్రామికీకరణ కోసం అప్పట్లో సేకరించారు. కళ్యాణదుర్గం చుట్టూ రింగ్ రోడ్ నిర్మించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తాగునీటి సమస్య రాకూడదని శ్రీరామ్ రెడ్డి మంచినీటి పథకం అమలుకు కృషి చేశారు. శ్రీమతి లక్ష్మీదేవి కృషి విజ్ఞాన కేంద్రం రెవిన్యూ డివిజనల్ కార్యాలయాలను అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేయగలిగారు. కళ్యాణదుర్గానికి కలగా మిగిలిపోయిన రైల్వే లైన్ కోసం నీలకంఠాపురం రఘు వీరారెడ్డి దృష్టి సారించి పట్టుదలతో ఎంతో కృషి చేశారు. రాయలసీమ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఊతమిచ్చే కీలక ప్రాజెక్టులలో రాయదుర్గం-తుమకూరు రైల్వే మార్గం ఒకటిగా గుర్తించిన రఘువీరారెడ్డి రైల్వే లైన్ కోసం పెద్ద పోరాటమే చేశారు. ఆయన కృషి ఫలితంగా నేడు అనంతపురం జిల్లా రాయదుర్గం నుంచి కళ్యాణదుర్గం, కంబదూరు, మడకశిర, పావగడ, మధుగిరి మీదుగా కర్ణాటకలోని తుమకూరును కలిపే ఈ రైల్వే మార్గం దాదాపు రెండు దశాబ్దాలుగా నిర్మాణ దశలో కొనసాగుతోంది. ఈ మార్గాన్ని "రఘువీరారెడ్డి గారి కలల" ప్రాజెక్టుగా కూడా పిలుస్తారు. ఇటీవ ల దొడ్డవళ్లి పావగడ మధ్య లైన్ ఇన్స్పెక్షన్ దశకి వచ్చిందంటే రఘు వీరారెడ్డి కృషి ఫలించిందని ప్రజలు భావిస్తున్నారు. ఈ రైలు మార్గం రాయల సీమ ప్రజల రవాణా అవసరాలు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, విద్యార్థులు మరియు ఉద్యోగార్థుల ప్రయాణ సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం 200607 రైల్వే బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. అనంతరం 201112 కాలంలో శంకుస్థాపన జరిగింది. ప్రారంభంలో రూ.857 కోట్లుగా అంచనా వేసిన వ్యయం కాలక్రమేణా వెయ్యి కోట్ల రూపాయలకు పైగా పెరిగింది. ఈ మార్గం ద్వారా బెంగళూరు-బళ్లారి మధ్య దూరం తగ్గడమే కాకుండా కళ్యాణదుర్గం, మడకశిర, పావగడ వంటి వెనుక బడిన ప్రాంతాలు రైల్వే మ్యాప్‌లోకి వచ్చే అవకాశం ఏర్పడింది. ప్రాజెక్టు కోసం కృషి చేసిన నాయకులు ఈ ప్రాజెక్టు ఆవిర్భావం, నిధుల కేటాయింపు లో అనేక మంది రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పాత్ర పోషించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో అప్పటి రాష్ట్ర మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి, అనంతపురం లోకసభ సభ్యులు అనంత వెంకటరామిరెడ్డి జట్టు కట్టిన నేతలుగా విశేషమైన కృషి చేయడంతో ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ప్రకటించింది. మాజీ ముఖ్యమంత్రి ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాటా నిధులు విడుదల చేసింది. అప్పటి రైల్వే మంత్రి ముకుల్ రాయ్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్నారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి కె.హెచ్. మునియప్ప ప్రాజెక్టు పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టిన నేతలలో ఒకరిగా గుర్తింపు పొందారు. అనంతపురం, హిందూపురం, తుమకూరు ప్రాంతాలకు చెందిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు వివిధ దశల్లో పార్లమెంట్, అసెంబ్లీలలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. స్థానిక ప్రజా సంఘాలు, వాణిజ్య వర్గాలు, రైతు సంఘాలు నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రాజెక్టును సజీవంగా ఉంచాయి.ఎందుకు ఆలస్యం జరిగింది..?ప్రాజెక్టు అమలులో ప్రధాన అడ్డంకి భూసేకరణ. ముఖ్యంగా కర్ణాటకలోని తుమకూరు, పావగడ, మధుగిరి ప్రాంతాల్లో రైతులు అధిక పరిహారం కోరుతూ ఉద్యమాలు చేపట్టారు. భూ రికార్డుల సమస్యలు, పరిహారం చెల్లింపుల జాప్యం, పరిపాలనా అనుమతుల ఆలస్యం కారణంగా పనులు సంవత్సరాల తరబడి నిలిచిపోయాయి.ప్రస్తుత పరిస్థితి:ప్రస్తుతం రాయదుర్గం వైపు నుంచి గణనీయమైన ట్రాక్ నిర్మాణం పూర్తయింది. పలు సెక్షన్లలో రైల్వే ట్రాక్, వంతెనలు, స్టేషన్ భవనాల పనులు సాగుతున్నాయి. తాజా అధికారిక సమాచారం ప్రకారం భూసేకరణలో 96 శాతానికి పైగా పూర్తి కాగా మిగిలిన పనులను వేగవంతం చేస్తున్నారు.కళ్యాణదుర్గం భవిష్యత్తు మారనుందా?ఈ ప్రాజెక్టు పూర్తయితే కళ్యాణదుర్గం పట్టణానికి చారిత్రాత్మక మలుపు తిరిగే అవకాశం ఉంది. బెంగళూరు, తుమకూరు, బళ్లారి, హిందూపురం ప్రాంతాలతో నేరుగా రైల్వే అనుసంధానం ఏర్పడుతుంది. వ్యవసాయ ఉత్పత్తులు, పండ్లు, కూరగాయల రవాణాకు కొత్త అవకాశాలు లభిస్తాయి. విద్యార్థులు, ఉద్యోగార్థులకు తక్కువ ఖర్చుతో ప్రయాణ సౌకర్యం అందుతుంది. పారిశ్రామిక పెట్టుబడులు కూడా ఆకర్షిత మయ్యే అవకాశముంది. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ-దక్షిణ కర్ణాటక అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమైనట్లేనని ప్రజలు భావిస్తున్నారు.

కళ్యాణదుర్గం అనంతపురం రైల్వే మార్గం కోసం ప్రజల విజ్ఞప్తి:

కళ్యాణదుర్గం నుండి అనంతపురం నగరానికి కేవలం 55 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంది. ఈ మార్గానికి రైల్వే మార్గం కలిపితే వెనుకబడిన కళ్యాణదుర్గం రాయదుర్గం పావగడ మధుగిరి ప్రాంతాలు కూడా వేగంగా అభివృద్ధి చెందేందుకు దోహదపడు తుందని అభిప్రాయాలు ప్రజలలో వ్యక్తం అవుతున్నాయి.2019 లో రఘువీరా రెడ్డి 2వసారి కళ్యాణదుర్గం నియోజ కవర్గం నుండి పోటీ చేసిన సందర్భంలో కళ్యాణదుర్గం,అనంతపురం మధ్య రైల్వే మార్గాన్ని విస్తరిస్తామని హామీ ఇచ్చిన సందర్భం ఉంది. నేటి పాలకులైనా అనంతపురంకళ్యాణదుర్గం మధ్య రైలు మార్గాన్ని విస్తరిస్తే ఎన్నో వెనకబడిన ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కోపరేషన్ లేని.... గోరంట్ల కోఆపరేటివ్ బ్యాంక్

- గంట ముందే షెటర్ క్లోజ్..... - గోరంట్ల ఏడిసిసి బ్యాంక్ మేనేజర్ వింత వైఖరి.

- సాయంత్రం 4 గంటలకే షట్టర్ క్లోజ్... 5 గంటలకు లాగ్ ఔట్

- 8 సొసైటీలకు చెందిన.... 5 వేల మందికి పైగా ఖాతాదారులు ఇబ్బందుల్లో.

- సొసైటీ అధ్యక్షులు హెచ్చరించిన బేఖాతర్.... వెళ్లిపోయేందుకే నిర్లక్ష్యం పనితీరేనా...??

గోరంట్ల జూన్ 2 ప్రభాత వార్త.

కమర్షియల్ బ్యాంకులకు దీటుగా ఏ డి సి సి బ్యాంకులో అభివృద్ధి చేస్తున్నామని సమయ పాలన పాటిస్తామని రైతులకు అందించే లోన్ల విషయంలో సహకరిస్తామని ఖాతాలు విరివిగా మా బ్యాంకులో ప్రారంభించాలని సహకార సొసైటీ నిర్వాహకులు బల్ల గుద్ది చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరక నిర్ణీత సమయంలో రైతులకు సేవలు అందక అబాసు పాలు అవుతోంది ఏ డి సి సి బ్యాంకు పనితీరు. ఇలాంటి కోవకు చెందిందే గోరంట్ల పట్టణంలోని గ్రామీణ బ్యాంక్ ఎదురుగా ఉన్న ఏ డి సి సి బ్యాంకు. వివరాల్లోకెళితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం సాయంత్రం ఐదు గంటల వరకు బ్యాంకు లావాదేవిలకై బ్యాంకు ఓపెన్ చేసి ఉండాలి. అయితే అందుకు విరుద్ధంగా గోరంట్ల పట్టణంలోని ఏడీసీసీ బ్యాంకు మేనేజర్ సాయంత్రం నాలుగు గంటలకే బ్యాంకు ప్రధాన ద్వారం షట్టర్లను క్లోజ్ చేయడం తో ఖాతాదారులు ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులకు ఎదురవుతున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే నాలుగు గంటలకు ప్రధాన ద్వారం షట్టర్స్ క్లోజ్ చేసి ఐదు గంటల వరకు లోపల పనిచేసి తన మొబైల్లో లాగ్ అవుట్ అయి మేనేజర్ వెళ్ళిపోతున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఐదు గంటల వరకు ఖాతాదారుల నుంచి లావాదేవీలు జరుపుకొని వీలు కల్పించి అనంతరం సిబ్బంది మరియు మేనేజర్ ఆరోజు జరిగిన ట్రాన్సేషన్ క్లోజ్ చేసుకుని వెళ్లాల్సి ఉంటుంది. గత 20 రోజుల క్రితం స్థానిక ఏ డి సి సి బ్యాంక్ మేనేజర్ గా నాగభూషణం బాధ్యతలు స్వీకరించారు. అయితే ఆయన అనంతపురం నుంచి ప్రతిరోజు విధులకు హాజరవుతున్నట్లు తెలుస్తోంది. గోరంట్ల పట్టణంలోని ఏడీసీసీ బ్యాంకు పరిధిలో గోరంట్ల, వానవోలు, గౌని వారి పల్లి, పాలసముద్రం, బూదిలి, పెడపల్లి, సోమగట్ట, కోడూరు సహకార సొసైటీలు ఉన్నాయి. ఈ ఎనిమిది సొసైటీల ద్వారా దాదాపుగా ఐదు నుంచి 6 వేల మంది రైతులు ఖాతాలు ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. బ్యాంక్ మేనేజర్ ప్రతిరోజు గంట ముందుగా షట్టర్ క్లోజ్ చేస్తున్నాడంతో బ్యాంకు ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారని దానికి తోడు సిబ్బందితో గాని సొసైటీ అధ్యక్షులతో గాని సఖ్యతగా వ్యవహరించకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నాడని భావించిన పలు సొసైటీ అధ్యక్షులు ఇటీవల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని ఆయన తీరును మార్చుకోవాలని సున్నితంగా హెచ్చరించినట్లు సమాచారం. ప్రధానంగా గంట ముందే బ్యాంకు మూతపడటం తో బంగారు రుణాల కోసం వచ్చే ఖాతాదారులతోపాటు రెగ్యులర్ ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇష్టం లేని విధులు నిర్వహిస్తూ ఇబ్బంది పెడుతున్నాడు... సొసైటీ అధ్యక్షులు రవి మోహన్. గోరంట్ల పట్టణంలోని ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ నాగభూషణం పనితీరు నిర్లక్ష్యంగా ఉందని ఖాతాదారులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు లోన్ అవుతున్నారని భావించి తీరు మార్చుకోవాలని చెప్పిన మాట నిజమేనని , అయితే ఆయన అనంతపురం నుంచి రోజువారి విధులకు హాజరవుతున్నారని అది ఇబ్బందిగా భావించి ఇక్కడ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బదిలీ చేస్తారనే భావనతో ఇలా వివరిస్తున్నట్లు గౌని వారి పల్లి సింగిల్ బిండ అధ్యక్షులు రవి మోహన్ తెలిపారు. ఇప్పటికైనా బ్యాంకు మేనేజర్ సమయపాలన పాటించి ఇటు సిబ్బందికి అటు ఖాతాదారులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవహరించాలని ఖాతాదారులు కోరుతున్నారు.

02ATP02.qxd:02ATP02.qxd 03/06/26 11:25 PM Page 1

టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక శిక్షణలో పాల్గొన్న అర్బన్ కన్వీనర్ శ్రీరాములు

మంత్రి సవితమ్మ, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ తో శ్రీరాములు

పెనుకొండ జూన్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్లు, పార్టీ నాయకుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పెనుకొండ అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ ఐ ఆర్ 2026 ఇంటింటి ఓటరు ధృవీకరణ డోర్ టు డోర్ వెరిఫికేషన్ ,కొత్త ఓటర్ల నమోదు, డబుల్ ఎంట్రీలు,అనర్హ ఓటర్ల గుర్తింపు, తొలగింపు వంటి కీలక అంశాలపై పార్టీ నాయకులకు సమగ్ర అవగాహన కల్పించారు. బూత్ స్థాయిలో బి ఎల్ ఏ ల బాధ్యతలు, బి ఎల్ ఓ లతో సమన్వయం, ఓటరు జాబితాలో లోపాల గుర్తింపు, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించడం జరిగిందని శ్రీరాములు వార్తకు తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితా అత్యంత కీలకమని, ప్రతి బూత్‌లో పార్టీ ప్రతినిధులు అప్రమత్తంగా ఉండి ఓటర్ల హక్కులను పరిరక్షించాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చింది. రానున్న ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించినట్లు తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఎన్నికల ప్రక్రియపై మరింత అవగాహన పెరిగిందని, భవిష్యత్ కార్యాచరణకు స్పష్టమైన మార్గదర్శకత్వం లభించిందని పెనుకొండ అర్బన్ కన్వీనర్ శ్రీరాములు తెలిపారు.కార్యక్రమం అనంతరం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ని, పెనుకొండ నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు ని శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు.

యార్డు చైర్మన్ పదవీకాలం పొడిగింపు

అశ్వర్థరెడ్డి

హిందూపురం టౌన్ జూన్ 2 ప్రభాతవార్త

నాలుగు దశాబ్దాలుగా హిందూపురం తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయ కులుగా క్రియాశీలకంగా పనిచేస్తున్న హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ అశ్వర్థ రెడ్డి పదవీ కాలాన్ని మరో ఆరు నెలల పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో జారీ చేసింది. నిబంధనల మేరకు చైర్మన్ పదవి కాలం ఏడాది మాత్రమే కాగా అది పూర్తి అయింది. ఈ క్రమంలో మరో ఆరు నెలలు ఆయన చైర్మన్ పదవిలో కొనసాగేలా ఆదేశాలు వచ్చాయి. కాగా ఈ ఆరు నెలలు పూర్తి అయిన తర్వాత కూడా మరో ఆరు నెలలు పొడిగిస్తారని పార్టీ వర్గాల సమాచారం.

ఎస్.ఐ.ఆర్ వర్క్ షాప్‌కు హాజరైన జేవీఎస్ అనిల్



హాజరైన అనిల్ కుమార్

హిందూపురం జూన్ 2 ప్రభాతవార్త

కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ఆంధ్రప్రదేశ్ లో త్వరలో ప్రారంభిస్తున్న క్రమంలో మంగళవారం రాష్ట్ర రాజధానిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి వర్క్ షాప్ కు హిందూపురం నియోజకవర్గం టిడిపి చీఫ్ ఎలక్షన్ ఏజెంట్, మున్సిపల్ మాజీ చైర్మన్ జెవిఎస్ అనిల్ కుమార్ హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల పరిశీలకులు పాల్గొన్నారు. ఎస్ ఐ ఆర్ ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నందున ఏపీలో కట్టుదిట్టంగా కార్యక్రమాన్ని నిర్వహించేలా అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా సీఎం దిశా నిర్దేశం చేశారు.

డ్రోన్ కెమెరాల ద్వారా రాత్రి వేళల్లో నిఘా

డ్రోన్ల ద్వారా నిఘా పెట్టిన పోలీసుల దృశ్యం

అమరాపురం జూన్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని గ్రామాలలో జరిగే అసాంఘిక కార్యక్రమాలు, పశువుల దొంగతనాలు, రైతులకు సంబంధించిన బోర్ల వద్ద జరిగే దొంగతనాలు జరుగకుండా ముందుజాగ్రత్తలో భాగంగా రాత్రి క్రీడల్లో నైట్ విజన్ పేరు తో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ప్రతినిత్యం నిర్వహిస్తున్నట్లు అమరాపురం ఎస్సై వలిభాష తెలిపారు.శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపిఎస్ ఆదేశాలను మేరకు, పెనుకొండ, సబ్‌డివిజనల్ పోలీస్ అధికారి యు నరసింగప్ప మరియు మడకశిర రూరల్ సీఐ రాజకుమార్ ల పర్యవేక్షణలో ప్రస్తుతం అమరాపురం మండల పరిధిలో పశువుల దొంగతనాలు, రైతులకు సంబంధించిన డ్రిప్ వైర్, స్టార్టర్ ల దొంగతనం, ప్రాపర్టీ దొంగతనాలు,మోటార్ సైకిల్ దొంగతనాలు జరుగకుండా ముందు జాగ్రతగా, మరియు గాంజా, డ్రగ్స్ ఇతరత్రా అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపడానికి కృషి చేస్తున్నట్లు అదేవిధంగా ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలపై గ్రామాలు, చెరువుల పరిసరాలు, శివారు ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో సోమవారం రాత్రి 9.00 గంటల నుండి ఉదయము 5.00 గంటల వరకు నిఘా ఏర్పాటు చేసి అనుమానాస్పద కదలికలపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు మరియు ప్రజలు కూడా తమ పరిసరాల్లో అనుమానాస్పద ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై వలి బాష తెలిపారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

పరిగి, జూన్ 2 (ప్రభాతవార్త)

సత్య సాయి జిల్లా పరిగి మండలం కొడుగినహళ్లి గ్రామం అగ్రిగోల్డ్ కాలనీలోని ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఆయుర్వేద వైద్యులు రమణ రాజు ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం దాదాపు 50 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. డాక్టర్లు రోగులకు పరీక్షలు నిర్వహించి. రోగులకు ఆహార నియమాలు, జీవనశైలి మార్పులపై వైద్యులు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకుడు అక్కులప్ప, ఇతర అధికారులు, నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

వెదురు సాగుతో స్థిర ఆదాయం సాధించండి

ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసయ్య

సమావేశంలో మాట్లాడుతున్న పిడి నరసయ్య

గుడిబండ జూన్ 2 ప్రభాతవార్త

మండలంలో వెలుగు సిబ్బంది ఉపాధి హామీ పథకం సిబ్బంది ఆధ్వర్యంలో వెదురు పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.ఎన్. నరసయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదురు సాగు ద్వారా బీడు, బంజరు భూములను ఆదాయ వనరులుగా మార్చుకోవచ్చని రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు సూచించారు. వెదురు మొక్కల పెంపకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు దీర్ఘకాలిక ఆర్థిక భద్రత కలుగుతుందని 37 సెంట్ల భూమిలో సుమారు 60 వెదురు మొక్కలను నాటవచ్చని, నాలుగో సంవత్సరం నుంచి కనీసం 40 వేల రూపాయల వరకు వార్షిక ఆదాయం లభించే అవకాశం ఉందని, ఈ ఆదాయం ప్రతి ఏడాది పెరుగుతూ ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం వీబీ రామ్ జీ పథకం ద్వారా తొలి రెండు సంవత్సరాలకు మొక్కలు,నీటి సంరక్షణ ఖర్చుల కోసం 37 వేల రూపాయలు వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు వివరించారు. అలాగే మూడో సంవత్సరం నుంచి కార్బన్ క్రెడిట్ల ద్వారా అదనంగా రూ.5 వేల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.తక్కువ పెట్టుబడితో స్థిరమైన ఆదాయం పొందాలనుకునే రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, భూమి ఉన్నప్పటికీ సాగు చేయలేని కుటుంబాలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లోని వీఏఏల ద్వారా యాప్‌లో నమోదు చేసుకుని పథకం ప్రయోజనాలను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ వెంకప్ప, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీడీ జ్యోతి,ఎంపీడీఓ రామారావు, ఐదు మండలాల ఏపీఓ జగదీష్,ఇండస్ట్రీ ఫౌండేషన్ ప్రతినిధి కుసుమ, డీపీఎంలు రామ్మోహన్, రామిరెడ్డి, ఎం.కే. సత్యనారాయణ, ఏజీఎం హనుమేష్ బాబు, ఏపీఎంలు, సీసీలు, ఎఫ్‌పీఓ సీసీ, సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగాలు అడిగితే రాళ్లతో కొట్టారు

- డీఎస్సీపై వైసీపీ విమర్శలు రాజకీయ దివాళాకోరుతనమే

-ఎంపీ బి.కె తనయుడు బి.కె సాయికళ్యాణ్

బి.కె సాయి కళ్యాణ్

పెనుకొండ జూన్2 ప్రభాతవార్త

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పారదర్శకంగా మెగా డీఎస్సీని నిర్వహిస్తుంటే, దానిపై వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవేనని హిందూపురం ఎంపీ బీకే టీడీపీ యువనేత బీ.కే పార్థసారథి తనయుడు సాయికళ్యాణ్ మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో నిరుద్యోగులను నట్టేట ముంచి,ఒక్క మెగా డీఎస్సీ కూడా ఇవ్వకుండా కాలక్షేపం చేసిన జగన్ రెడ్డికి, నేడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయుడు పర్యవేక్షణలో జరుగుతున్న నియామకాలపై మాట్లాడే నైతిక అర్హత లేదని ఆయన ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో కేవలం 6,100 పోస్టులతో డ్రామాలు ఆడారని, కానీ నేడు కూటమి ప్రభుత్వం ఏకంగా 16,347 పోస్టులతో చారిత్రాత్మక రిక్రూట్‌మెంట్‌ను పట్టాలెక్కించి నిరుద్యోగ యువతకు ఇచ్చిన భరోసాను నిలబెట్టుకుందని ఆయన స్పష్టం చేశారు. సాంకేతికతను వాడుకుంటూ అభ్యర్థులకు ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందిస్తుంటే, దానిని చీకటి ఆపరేషన్ అని విమర్శించడం జగన్ అజ్ఞానానికి పరాకాష్ట అని సాయికళ్యాణ్ ఎద్దేవా చేశారు. ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాలో 3స్థాయిల డిజిటల్ వెరిఫికేషన్ ద్వారా అర్హులకు మాత్రమే న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందని, మెరిట్ లిస్టులన్నీ వెబ్‌సైట్‌లో పారదర్శకంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మీరు ఉద్యోగాలు ఇవ్వరు మేము ఉద్యోగాలు ఇస్తుంటే ఓర్చుకోరు, నిరుద్యోగుల నెత్తురు తాగకండి అంటూ వైసీపీ నేతలపై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. లంచాల యుగం ముగిసిందని, మెరిట్ ఉన్న ప్రతి బిడ్డకు ఉద్యోగం వస్తుందని తెలిపారు.గత ఐదేళ్లలో నిరుద్యోగులకు చేసిన మేలు ఏమిటో ప్రజల ముందుకు వచ్చి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

చంద్రబాబు ఒక్క నిర్ణయంతో...

11,982 ఉద్యోగుల జీవితాలకు వెలుగులు

-ఏపిసిపిఎస్ఈఏ సత్యసాయి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నీలం అశోక్, గోపతి హరిప్రసాద్

గోరంట్ల, జూన్ 2 ప్రభాతవార్త

జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు

గత 15 సంవత్సరాలుగా ఏపిసిపిఎస్ఈఏ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులు సిపిఎస్ రద్దు కోసం చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కిందని ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ఈఏ జిల్లా అధ్యక్షులు నీలం అశోక్, ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్‌లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ 2004 సంవత్సరానికి ముందు ఉద్యోగంలో చేరిన ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానం వర్తిస్తుందని కేంద్ర ప్రభుత్వం గతంలోనే ప్రకటించి అమలు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా ఏపిసిపిఎస్ఈఏ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు అభ్యర్థనల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్యోగుల న్యాయమైన డిమాండును అర్థం చేసుకొని పెద్ద మనసుతో సోమవారం రోజున ఆమోదం తెలపడం హర్షించ తగ్గ విషయమన్నారు. మన రాష్ట్రంలోని దాదాపుగా 11,982 మంది ఉపాధ్యాయులు, పోలీసుల ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపారని, పాత పెన్షన్ విధానం పొందిన వేల కుటుంబాలు జీవితాంతం మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుంటాయని ఉద్యోగులు హర్షంవ్యక్తం చేయడం జరిగింది.

మీ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి

మాదావురంలో బడిపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

రామగిరి, జూన్ 2 ప్రభాతవార్త

మీపిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటూ మండలంలోని మాదాపురం గ్రామంలో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎంఈఓ శ్రీనివాసులు, పాఠశాల హెచ్ఎం బలరాముడు, ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో తిరిగి పిల్లలను ప్రభుత్వబడుల్లోకి చేర్పించారు. ప్రభుత్వ బడుల్లో కల్పి స్తున్న సౌకర్యాలు గురించితెలియ జేస్తున్నారు. పాఠ్యపుస్తకాలు, దుస్తులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదే మీరు ప్రైవేటు పాఠశాలలో చేర్పిస్తే వేలకువేలు డబ్బులు ఖర్చు అవుతుందన్నారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ ప్రభుత్వ బడులపై ప్రత్యేక దృష్టిసారించి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని మద్యాహ్న భోజనం, చిక్కి, రాగిజావా అందిస్తామని, ఉపాధ్యాయులు కూడా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులను చైతన్య పరిచి ప్రభుత్వ బడుల్లో చేర్పిస్తున్నారు.

స్మశాన వాటికకు స్థలం కేటాయించండి

సీపీఐ నిరసన

ప్రసన్నకుమారుకు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

బత్తలపల్లి, జూన్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రమైన బత్తలపల్లిలో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని సీపీఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం బత్తలపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా సీపీఐ ఆధ్వర్యంలో నిరసనలు. తెలుపుతూ తహసీల్దార్లకు వినతి పత్రాలను అందజేయడం జరుగుతోందన్నారు. అయితే ఆ వినతులకు ఇంత వరకు పరిష్కారం కనిపించడంలేదన్నారు. ఆ వినతులను స్వీకరిస్తున్న అధికారులు వాటిని ఏమి చేస్తున్నారో అర్థం కావడంలేదన్నారు. చెత్త బుట్టలో వేస్తున్నారా? అని ప్రశ్నించారు. తాము ఇంత వరకు బత్తలపల్లిలోని ప్రజలకు స్మశానం కొరకు స్థలం చూపాలని కోరుతూ 8 సార్లు నిరసన తెలిపినట్లు వివరించారు. ప్రభుత్వాలు మారుతున్నా, అధికారులు మారుతున్నా బత్తలపల్లిలో స్మశాన వాటిక సమస్య మాత్రం మారలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని లేనిపక్షంలో తమ పోరాటం మరింత ఉదృతంగా ఉంటుందని హెచ్చరించారు.. అనంతరం డిప్యూటి తహసీల్దార్ ప్రసన్నకుమార్కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్. మండల సహాయ కార్యదర్శులు సాకే ఓబులేసు, వడ్డె సన్నపెద్దన్న, దళితుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సాకే రామకృష్ణ. వ్యవసాయ సంఘం మండల కార్యదర్శి బత్తల నాగభూషణ, మహిళా సమైఖ్య అధ్యక్షురాలు రమీజా, రైతు సంఘం మండల అధ్యక్షులు సత్యప్ప, కార్యవర్గ సభ్యులు నారాయణ, భాషా, సుబ్బయ్య. పూజారి రామాంజి. బి.రామాంజి. పెద్దన్న, రమణమ్మ, దేవేంద్రమ్మ, వరలక్ష్మి, రాముడు. నరసమ్మ, లక్ష్మీనారాయణమ్మ, నల్లమ్మలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులైన వారికి త్వరలో కొత్త ఇల్లు మంజూరు చేస్తాం

ధర్మవరం డివిజన్ హౌసింగ్ ఈఈ లక్ష్మీనారాయణమ్మ



లక్ష్మీనారాయణమ్మ

కనగానపల్లి జూన్ 2 ప్రభాతవార్త

మండలంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వం త్వరలో ఇల్లు మంజూరు ప్రక్రియ చేపడుతుందని ధర్మవరం డివిజన్ హౌసింగ్ ఈఈ లక్ష్మీనారాయణమ్మ అన్నారు. మండల కేంద్రంలోని హౌసింగ్ కార్యాలయం నందు మంగళవారం ఆమె హౌసింగ్ సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అలాగే ఇల్లు కట్టుకునే లబ్ధిదారులకు కచ్చితంగా బిల్లులు మంజూరు చేయాలని హౌసింగ్ ఏఈ మహేష్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్‌ఆపరేటర్ సలీం పాల్గొన్నారు.

3 ఏళ్ల పిల్లల అడ్మిషన్లపై....

అంగన్‌వాడి పిలుస్తోంది ప్రోగ్రాం

-ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో వానవోలులో కార్యక్రమాలు

అంగన్‌వాడి పిలుస్తోంది కార్యక్రమంలో సూపర్‌వైజర్

గోరంట్ల, జూన్ 2 ప్రభాతవార్త

సోమందేపల్లి సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో గోరంట్ల మండలంలోని వానవోలు గ్రామంలోనీ ఎస్‌సి కాలనీలో "అంగన్‌వాడి పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 3 సంవత్సరాల పిల్లల నమోదును పెంచడానికి ప్రభుత్వం ఈ నెల ఒకటవ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీచేసిందన్నారు. ఇందులో భాగంగా వానవోలులోని ఎస్‌సి కాలనీలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 3 సంవత్సరాల పిల్లల తల్లులతో సమావేశం నిర్వహించి అంగన్‌వాడి కేంద్రాల్లో నిర్వహించే పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలపై అవగాహన కల్పించి పిల్లలను అంగన్‌వాడి కేంద్రాలకు పంపాలని కోరారు. అలాగే గ్రామంలో పిల్లలు, తల్లులతో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసుకొన్న విద్యార్థులకు "గ్రాడ్యుయేషన్ డే" నిర్వహించి పూర్వ ప్రాథమిక విద్య పట్టా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు, అంగన్‌వాడి కార్యకర్త నాగలక్ష్మి, సహాయకురాలు పాల్గొన్నారు.

ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య...!

ధర్మవరం, జూన్ 02,ప్రభాతవార్త

పట్టణంలోని రంగ థియేటర్ సమీపంలోని కాలనీలో నివసిస్తున్న మహిళ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని రంగ థియేటర్ సమీపంలో నివసిస్తున్న కార్పెంటర్ నవీన్ భార్య కల్పన(35) మంగళవారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను ఉరి నుంచి తప్పించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ వైద్యులు పరీక్షించి కల్పన అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతురాలికి భర్త నవీన్‌తోపాటు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వన్ టౌన్ ఇన్చార్జ్ సీఐ రెడ్డెప్ప తెలిపారు.

బైండ్ ఓవర్ నిబంధనలుఉల్లంఘించిన వ్యక్తికి రూ.50వేలు జరిమాన...!

శాంతిభద్రతలకు విఘాతంకల్గిస్తే కఠినచర్యలు తప్పవ్‌టూటౌన్ సీఐ రెడ్డెప్ప

ధర్మవరం, జూన్ 2, ప్రభాతవార్త

బైండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తిపై మండల కార్యనిర్వాహక మేజిస్ట్రేట్, తహసీల్దార్ చర్యలు తీసుకుంటూ రూ.50వేలు జరిమాన విధించినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రజాశాంతిభద్రతలకు భంగం. కల్గించే వ్యక్తులపై చట్టపరమైన పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు.ఈ క్రమంలో పసల మనోజ్కుమార్ అనే వ్యక్తి గతంలో శాం తిప్రవర్తన కొనసాగించాలని ఒక ఏడాది కాలపరిమితితో రూ.1లక్ష విలువైన బాండ్ గత ఏడాది నవంబరు 7న అమలు చేశారన్నారు. బాండ్ అమలులో ఉన్న సమయం లోనే ధర్మవరం టూటౌన్ పోలీసు స్టేషన్లో నమోదైన క్రైం నంబరు 218/2025 కేసులో అతని ప్రమేయం ఉన్నట్టు పోలీసుల నివేదికలో వెల్లడైందన్నారు. దీంతో నోటీసులు జారిచేసి వివరణ కోరడం జరిగిందన్నారు. తన కుటుంబపోషణకు రోజు వారీ కూలీపై ఆధారపడుతున్నానని. భవిష్యత్తులో ఎలాంటి నేర కార్యకలాపాలకు పాల్పడనని హామీ ఇస్తూ జరిమాన మొత్తాన్ని తగ్గించాలని సంంధిత వ్యక్తి అభ్యర్థించాడు. అతని వినతిని పరిశీలించి మండల కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ ముందు నిర్ణయించిన రూ.1 లక్ష జరిమానాను రూ.50వేలకు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు.అనంతరం పసలమనోజ్ కుమార్ రూ.50వేలు ప్రభుత్వఖజానలోజమచేశారన్నారు. మరోఏడాది పాటు సత్ప్రవర్తన పాటిస్తూ శాంతి భద్రతలకు భంగం కల్గించకుండా ఉండేలా అతని నుంచి తాజా బాండ్ ను అమలుచేయాలని టూటౌన్ పోలీసు అధికారులను మండలమేజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేశారన్నారు. బైండ్ ఓవర్లో ఉన్న వ్యక్తులు ఎక్కడైనా గొడవలు, అసాంఘిక కార్యకలాపాలు లేదా ఇతర నేరాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని సీఐ రెడ్డెప్ప హెచ్చరించారు.

సబ్సిడీతో వేరుశెనగ విత్తన పంపిణీ

రైతు సేవా కేంద్రాల్లో రైతుల నమోదు చేసుకోవాలి.

వ్యవసాయ అధికారి వెంకట కుమార్

అనంతపురం రూరల్, జూన్ 02 ప్రభాతవార్త

ఏ ఓ వెంకటకుమార్

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ రైతులకు ప్రభుత్వం వేరుశగ విత్తన కాయలను సబ్సిడీతో పంపిణీ చేస్తుందని మండల వ్యవసాయ అధికారి వెంకట కుమార్ సోమవారం తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కే 6 రకము, టి సి జి ఎస్ 16 94 రకాల వేరుశగ విత్తన కాయలను సబ్సిడీ ధరలపై రైతులకు అందించడం జరుగుతుందని వేరుశగ విత్తన కాయలు కావలసిన రైతులు గ్రామాలలోని రైతు సేవ కేంద్రాలలో పేర్లు ను నమో చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వేరుశెనగ కే 6,టి సి జి ఎస్ 16 94 రకాల విత్తనాల పూర్తి ధర క్వింటాకు 10200 రూపాయలు కాగా 40 శాతం సబ్సిడీ ని ప్రభుత్వం అందజేస్తుంది. వేరుశగ బస్తా పూర్తి ధర రూ. 3060 కాగా రైతులకు రాయితీతో రూ. 1836 రైతులు చెల్లించి విత్తనాలను పొందవచ్చని తెలిపారు. రూరల్ మండలం కు కే6 రకం 1600 క్వింటాళ్లు, టి సి జి ఎస్ రకం విత్తనాలు 200 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నట్లు తెలియ జేశారు. విత్తనాలు పొందవలసిన రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తదితర పత్రాలు తీసుకుని రైతు సేవా కేంద్రంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. 30 కిలోల బస్తా పూర్తి ధర 3060 రూపాయలు కాగా సబ్సిడీ 1224 రూపాయలు పోగా రైతు వాటాగా 1836 రూపాయలు మాత్రమే 30 కేజీల బస్తాకు చెల్లించాల్సి ఉంటుందన్నారు.ఒక్కో రైతుకు మూడు ప్యాకెట్లు మాత్రమే విత్తన కాయలు అందజేస్తామన్నారు. రైతులు సకాలంలో విత్తన కాయలు పొందుతూ ఈ సబ్సిడీ సౌకర్యాన్నివినియోగించుకుని అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి వెంకట కుమార్ తెలిపారు.

అనంతపురం వ్యవసాయ సబ్ డివిజన్ కు కే 6 9600 క్వింటాళ్లు, అదేవిధంగా టీ సి జి యస్ 1500 క్వింటాళ్లు వచ్చాయి. ఇంచార్జ్ ఏ డి ఏ వెంకట్ కుమార్.

అనంతపురం వ్యవసాయ సబ్ డివిజన్ లోని ఆరు మండలాలకు కే 6, 9600 క్వింటాళ్లు అదేవిధంగా టీ సి జి యస్ 1500 క్వింటాళ్లు వచ్చాయని ఇంచార్జ్ ఏ డి ఏ వెంకట్ కుమార్ తెలిపారు. మండలాల వారిగా ఈ క్రింది విధంగా అనంతపురం రూరల్ మండలానికి కే 6,1600 క్వింటాల వేరుశగ విత్తన కాయలు అదేవిధంగా టీ సి జి యస్ 1694 రకం 200 క్వింటాళ్లు, ఆత్మకూరు మండలానికి కే 6, 2000 క్వింటా ళ్లు అదేవిధంగా టీ సి జి యస్ 1694 రకం 400 క్వింటా ళ్లు, బి కే ఎస్ మండలానికి కే 6,1200 క్వింటాళ్లు, అదేవిధంగా టీ సి జి యస్ 1694 రకం300 క్వింటా ళ్లు, గార్లదిన్నె మండలాలకి కే 6, 900 క్వింటా ళ్లు, అదేవిధంగా టీ సి జి యస్ 1694 రకం 100 క్వింటా ళ్లు, కూడేరు మండలానికి కే 6, 2000 క్వింటా ళ్లు, అదేవిధంగా టీ సి జి యస్ 1694 రకం 300 క్వింటా ళ్లు, రాప్తాడు మండలానికి కే 6, 1900 క్వింటా ళ్లు అదేవిధంగా టీ సి జి యస్ రకం 200 క్వింటాళ్లు వేరుశగ విత్తన కాయలు ఉన్నాయని మొత్తం కే 6, 9600 క్వింటా ళ్లు అదేవిధంగా టీ సి జి యస్ 1694 రకం మొత్తం 1500 క్వింటా ళ్లు వేరుశగ విత్తన కాయలు ఉన్నాయని ఇన్చార్జ్ ఏ డి ఏ వెంకట్ కుమార్ తెలిపారు.

మలేరియా నివారణకు ప్రభుత్వ వసతి గృహాలలో

ఆల్ఫా సల్ఫర్ మెత్రిన్ స్ప్రేయింగ్ నిర్వహణ

- జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు

ఆల్ఫా సల్ఫర్ మెత్రిన్ స్ప్రేయింగ్ చేయిస్తున్న అధికారులు

అనంతపురం కల్చరల్, జూన్ 2 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల మేరకు మలేరియా వ్యాధి నివారణ ముందస్తు చర్యలలో భాగంగా అనంతపురం జిల్లాలోని అన్ని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్లో, గిరిజన సంక్షేమ హాస్టల్లో మరియు గురుకుల హాస్టల్స్ నందు ఆల్ఫా సల్ఫర్ మెత్రిన్ అనే మందును స్ప్రేయింగ్ చేయిస్తున్నట్లు జిల్లా మలేరియా అధికారి ఓబులు తెలియజేశారు. అనంతపురం నగరంలోని ఆదిమూర్తి నగర్ మరియు అరవింద్ నగర్ లలో గల బాలుర మరియు బాలికల వసతి గృహాల యందు స్ప్రేయింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. నగరంలోని హాస్టల్స్ నందు స్ప్రేయింగ్ కార్యక్రమాలను సబ్ యూనిట్ అధికారులు మద్దయ్య మరియు అబ్దుల్ మునాఫ్ పర్యవేక్షించారు. సూపర్వైజర్లు నూర్ భాష, శ్రీధర్ మూర్తి,హెల్త్ అసిస్టెంట్లు మోతిలాల్ నాయక్, వెంకటేశ్వర్లు,చంద్రప్ప మరియు రాజేంద్రప్రసాద్ దగ్గర ఉండి మలేరియా వర్కర్స్ చేత స్ప్రేయింగ్ చేయించారు. ఈ స్ప్రేయింగ్ వల్ల విద్యార్థిని విద్యార్థులకు 6 నుంచి 8 వారాలపాటు రక్షణ ఉంటుందని తెలియజేశారు. పాఠశాలలు, వసతి గృహాలు ప్రారంభమయ్యే నాటికి జిల్లాలోని అన్ని వసతి గృహాలలో స్ప్రేయింగ్ కార్యక్రమాలు పూర్తి చేయాలని సబ్ యూనిట్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 6 సబ్ యూనిట్లు అనంతపురం, గుత్తి, తాడిపత్రి, కళ్యాణదుర్గం, రాయదుర్గం మరియు ఉరవకొండ సబ్ యూనిట్ అధికారులు ఈ స్ప్రేయింగ్ చర్యలను మానిటరింగ్ చేయడం జరుగుతున్నది.

గ్రామ ప్రజలు తడి పొడి చెత్తను వేరుచేసి పంచాయతీ కార్మికులకు అందించాలి.

డి ఎల్ పి ఓ విజయ్ కుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారి సర్దార్ వలి.

ఇంటింటి చెత్త సేకరణ పన్నులను పరిశీలిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్, జూన్ 02 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లిగ్రామపంచాయతీలోని ప్రజలందరూ తడి పొడి చెత్తను వేరుచేసి పంచాయతీ కార్మికులకు అందించాలని డి ఎల్ పి ఓ విజయ్ కుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారి సర్దార్ వలి తెలిపారు. మంగళవారం రాచానపల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఇంటి ఇంటి చెత్త సేకరణ పనులను డి ఎల్ పి ఓ విజయ్ కుమార్ పంచాయతీ అభివృద్ధి అధికారి సర్దార్ వలి తో కలిసి తనిఖీ చేశారు.అదే విధంగా గ్రామ ప్రజలు అందరు కూడా ఇంటి దగ్గరే తడి చెత్త పొడి చెత్త వేరు చేసి హరిత రాయబారులకు వేరు చేసిన చెత్తను ప్రజలు ఇవ్వాలని కోరారు. అదే విదంగా ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ పైన ప్రజలకు అవగాహన కల్పించారు. మరియు స్వచ్ఛ రథం మీ ఊరికి వచ్చినప్పుడు మీ దగ్గర ఉన్న పొడి చెత్త ను స్వచ్ఛ రథం వారికీ ఇస్తే మీకు సరిపడే వస్తువులు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం వారు చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని సందర్శించి క్లాప్ మిత్రాలకు వర్మీ తయారు చేయాలని తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టెట్ విషయంలో విద్యావాక్కు చట్టాన్ని సవరించుటకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి -ఏపీటీఎఫ్ 1938 నేతలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 2 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఏపీటీఫ్ 1938 కార్య నిర్వహణ సమితి సమావేశం ఉపాధ్యాయ భవన్‌లో జిల్లా అధ్యక్షులు రవీంద్ర అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సబ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించే విధంగా పార్లమెంటులో చట్టసవరణ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి చేయలేకపోతుందని ఆదిశగా గట్టి ప్రయత్నం చేసి ఉపాధ్యాయుల పక్షాన నిలబడాలని, రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ మే స్పందించాలని వారు డిమా ండ్ చేశారు.

మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నేతలు

ఈ కార్యక్రమ ంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు రవీంద్ర, హహను మప్ప, రాష్ట్ర ఉపాధ్య క్షులు వెంక టసుబ్బ య్య, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్య లు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులు భాస్కర్, జిల్లా అదనపు ప్రధాన కార్య దర్శి పోతులయ్య, సీనియర్ నాయకులు నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు బహేశ్వర, నాగరాజు, జిల్లా కార్యదర్శులు హనుమంతు, మల్లి నాథ్, రామాంజినేయులు, కాంతిరాజు, దాదాఖలందర్‌లు పాల్గొన్నారు.

జెఇఇ అడ్వాన్స్డ్ 2026 ఫలితాల్లో ఆల్ ఇండియా ర్యాంకులతో తేజ జూనియర్ కళాశాల ప్రభంజనం

- విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించిన కళాశాల యాజమాన్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 2 ప్రభాతవార్త

జూనియర్ కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుంచి వరుసగా ప్రతి ఏడాది జెఈఈ మెయిన్స్, అడ్వాన్స్డ్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంక్ లు క్రమం తప్పకుండా ప్రతి ఏటా సాధిస్తూ అనంతపూర్ జిల్లా కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింప చేస్తున్న విద్యార్థులకు, మా మీద నమ్మకం ఉంచి ఇంతటి ఘన విజయాలకు సహకరిస్తున్న తల్లి తండ్రులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు. తెలిపారు. మొన్న ఇంటర్ ఫలితాల్లో స్టేట్ టాప్ ర్యాంకులు, నిన్న జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో ర్యాంకులు రావడం మాకు మరింత బాధ్యతను పెంచాయని తేజ విద్యాసంస్థల డైరెక్టర్ తేజేశ్వర రెడ్డి తెలిపారు. ఉమా దేవి, కుమార్, అకాడమిక్ డైరెక్టర్ ఆదర్శ్ తదితరులు సాధించిన ర్యాంకులను వివరించారు. అంతే కాకుండా మొన్న ప్రకటించిన జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో కూడా భార్గవి ఆల్ ఇండియా 232, అఖిల 976, అన్వేష్4005, జశ్వంత్ నాయక4024, వికాస్17998, భరణి 19312, ఇందు వర్ధన్ రెడ్డి 29951, తేజ 34992, నారాయణ రెడ్డి 39664,అరుణ్ కుమార్ 43372, లాలూ ప్రసాద్ నాయక్ 44176 లాంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించి జెఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల తేజ విద్యాసంస్థల డైరెక్టర్ తేజేశ్వర్ రెడ్డి, చైర్పర్సన్ ఉమా దేవి, సీఈఓ అనిల్ కుమార్, అకాడమిక్ డైరెక్టర్లు సాయి చైతన్య, నేత్ర వాణి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్లు రాజశేఖర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, ప్రిన్సిపల్‌లు పెద్ది రెడ్డి, వహీద్ ఖాన్, ఫాతిమా మేడమ్‌లు విద్యా ర్థులను ప్రత్యేకంగా అభినంది ంచారు. తమ పిల్లలు అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యాసంస్థల అధ్యాపక బృందాన్ని యాజమాన్య కృషిని కొనియాడారు.

ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

ఆర్థోఫెడిక్స్‌లో కదిరి యువ వైద్యునికి గోల్డ్ మెడల్

కదిరి, జూన్ 2 ప్రభాతవార్త

కదిరి పట్టణానికి చెందిన ప్రముఖ స్పైన్స్ అండ్ ఆర్థోపెడిక్ సర్జన్ డా.అజారుద్దీన్ గద్వాల్ గవర్నర్ చేతులు మీదుగా మంగళవారం గోల్డ్ మెడల్ అందుకున్నారు. డా.అజారుద్దీన్ గద్వాల్ ఆర్థోపెడిక్ వవిభాగంలో డా.ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో టాపర్‌గా నిలిచారు. విజయవాడలో రాష్ట్ర గవర్నర్ చేతులు మీదుగా ప్రతిష్టాత్మక స్వర్ణ పతాకం అందుకున్నారు. పట్టణానికి చెందిన రిటైర్డ్ జువాలజీ లెక్చరర్ గద్వాల్ నిజాముద్దీన్ కుమారుడు డా.అజారుద్దీన్ చిన్న నాటి నుంచే విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. కదిరిలోని శ్రీశారద విద్యానికేతన్‌లో 10వ తరగతి పూర్తి చేసి విజయవాడలో శ్రీ చైతన్యలో ఇంటర్మీడియెట్ పూర్తి చేసి నందిరామ్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ (ప్రథమ శ్రేణి)లో పూర్తి చేశారు. అనంతరం నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాలలో ఎంఎస్ ఆర్థోపెడిక్స్ అభ్యసించి అందులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి యూనివర్సిటీలో టాపర్‌గా నిలిచి గోల్డ్ మెడల్‌కు ఎంపికయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు.. జాతీయ స్థాయిలో గుర్తింపు : పిజి పూర్తి అయిన తర్వాత గుంటూరు ప్రభుత్వ వైద్య శాలలో, ఆసుపత్రిలో సీనియర్ రెసిడెన్షియల్‌గా ఆయన సేవలు అందించారు. నిరుపేద రోగులకు ఆయన అందించిన విశేష సేవలకు గుర్తింపుగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సీనియర్ రెసిడెంట్ అవార్డును సైతం అందుకున్నారు. వైద్య వృత్తిలో మరింత నైపుణ్యం సాధించాలన్న తపన, ఆంధ్రప్రదేశ్ ఆర్థోపెడిక్ సర్జన్స్ సొసైటీ (ఓఎస్ఎస్ ఏపి) ఆధ్వర్యంలో మల్లికా స్పైన్స్ సెంటర్‌లో వెన్నుముఖ శస్త్ర చికిత్సలు ఫిలోషిప్ పూర్తి చేశారు. ఈ ఫిలోషిప్ చేస్తున్న సమయంలో పూణెలో జరిగిన జాతీయ స్థాయి ఆసీఖాన్ సదస్సులో పాల్గొన్న ఆయనకు తన అద్భుతమైన ప్రతిభతో ఉత్తమ వీడియో ప్రజంటేషన్ అవార్డును దక్కించు కోవడం విశేషం.

అనంతపురంలో అత్యాధునిక వైద్య సేవలు : కార్పోరేట్ ఆసుపత్రులకు పరిమితమైన అత్యాధునిక వెన్నముఖ, ఎముకల వైద్య సేవలను రాయలసీమ ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలన్న లక్ష్యంతో డా.అజారుద్దీన్ గద్వాల్ ప్రస్తుతం తన సేవలను అనంతపురంలో అందిస్తు న్నారు. సంక్లిష్ట మైన, ప్రమాదాల్లో గాయపడిన వారికి సర్జరీలు, డిస్క్‌సమస్యలు, మెడ, నడుము నొప్పి, మోకాళ్ల నొప్పులు వంటి వెన్నముఖ ఎముకల వ్యాధులకు అత్యాధునిక పద్ధతుల్లో చికిత్స అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతు న్నారు.

తల్లిదండ్రులు, గురువులకు ఈ విజయం అంకితం : ఒక సాధారణ కుటుంబం నుంచి వైద్య రంగంలో ఈ స్థాయికి చేరుకోవ డం వెనుక నా తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శ కత్వం ఎంతో ఉందని, నాకు ఈ గోల్డ్ మెడల్ రావడం రెట్టింపు బాధ్యత పెంచిందని, నా వృత్తి నైపుణ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేలు అందిస్తానని డా.అజారుద్దీన్ గద్వాల్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. గోల్డ్ మెడల్ అందుకున్న డా.అజారుద్దీన్ గద్వాల్‌కు ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన పలువురు వైద్యులు, రాజకీయ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

గవర్నర్ చేతులు మీదుగా స్వర్ణ పతాకం అందుకుంటున్న డా.అజహారుద్దీన్ గద్వాల్

30సం నట శిక్షణ విద్యార్థులు

- అనంత కళాకారుల అపూర్వ కలయిక

అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో

1996న మీడియా వర్క్ షాప్ ఆన్ యాక్టింగ్ హైదరాబాదులోని రవీంద్రభారతి 45 రోజుల పాటు బిఎస్ఎన్ దీక్షిత్ ఆధ్వర్యంలో అప్పటి సాంస్కృతిక శాఖ సౌజన్యంతో దాదాపు 75 మందికిపైగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన నటనపై ఉత్సాహం అన్న కళాకారులకు శిక్షణా తరగతులలో నిర్వహించారు. 2026సం నాటికి 30 సంవత్సరాలు మే 31న తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో సమ్మేళనంలో అనంత జిల్లా నుంచి విజయ భాస్కర్, ఎల్.మల్లికార్జున పాల్గొన్నారు. ముందుగా దీక్షిత్ మాస్టర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పూర్వపు విద్యార్థుల పేర్లతో కూడిన వీడియో ఆడియో లాంచ్ను శ్రీధర్ దీక్షిత్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సమ్మేళనంలో మీడియాలో పనిచేస్తున్నటువంటి వివిధ రంగాల్లో సందేశ్, మోహన్, గురివిరెడ్డి, సచిన్, ధర్మ, పద్మజ శర్మ, వినయ్ ప్రకాష్, శివ కుమార్, నాయుడు, తదితర కళాకారులు 30సం గడిచిన తర్వాత అందరూ కలుసుకొని వారి అనుభవాలను పంచుకొని భావోద్వాగాలకు గురయ్యారు. అనంతరం సుజాత, శ్రీధర్ దీక్షిత్ దంపతులకు ఘనంగా సన్మానిం చారు. వీరిలో ఎక్కువమంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని అన్ని జిల్లాలకు చెందిన వారు వివిధ రంగాల్లో మరియు చిత్ర పరిశ్రమలో హీరోగా కమెడియన్గా ప్రస్తుతం సునీల్, సంగీత దర్శకుడుగా ఆర్పి పట్నాయక్ డ్యాన్స్ మాస్టర్ సతీష్ రాజ్, అచ్చి బాబు, శివ కుమార్ ప్రొడ్యూసర్లుగా చిత్ర పరిశ్రమకు సేవలందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల జిల్లాల నుంచి 35 మందికి పైగా కళాకారులు పాల్గొన్నారు.

30వ సంవత్సరం నట శిక్షణ విద్యార్థులు దృశ్యం

డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

నాలుగో అంతస్తు నుండి దూకిన నందిని - కేసు నమోదు, దర్యాప్తు వేగవంతం

అనంతపురం క్రైమ్, జూన్ 2 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో డిగ్రీ చదువుతున్న ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. నార్పల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు కుమార్తె నందిని (19) అనంతపురం టౌన్ , జీసస్ నగర్ నందు గల ఎస్వీ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతోంది. ఇక్కడే హాస్టల్ లో ఉంటూ చదువుకుంటోంది. అయితే సోమవారం తెల్లవారుజామున నందిని ఆత్మహత్యకు పాల్పడింది. నాలుగో అంతస్తు నుండి సుమారు 2 గంటల ప్రాంతంలో దూకినట్లు తెలుస్తోంది. ఆమె కాలేజీ హాస్టల్ గ్రౌండ్ ఫ్లోర్ లో పడి వున్న ఆమె మృతదేహాన్ని కళాశాల యాజమాన్యం గుర్తించింది. నందిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తెలుసుకున్న తోటి విద్యార్థులు కళాశాల సిబ్బంది ఒక్కసారిగా షాక్ అయ్యారు. అయితే విద్యార్థిని నందిని బలవన్మరణానికి గల కారణాలు తెలియరాలేదు. కళాశాల యజమాన్యం వేధింపులే కారణమా లేక ఇతర కారణాలు ఉన్నాయా అన్నది తేలాల్సి ఉంది. నందిని ఆత్మహత్యకు పాల్పడిన విషయాన్ని పోలీసులకు, నందిని తల్లిదండ్రులకు సమాచారం అందించింది. దీంతో ఆమె తల్లిదండ్రులు నందిని మృతదేహంపై పడి రోధించడం పలువురిని కంటతడి పెట్టించింది. నందిని తండ్రి శ్రీనివాసులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 194 బీఎన్ఎస్ (మరణానికి కారణాలు తెలియరాలేదు) గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. సదరు అమ్మాయి పై నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకొని వుండచ్చు లేదా ఇతర కారణాలు కూడా వుండచ్చునని పోలీసులు అనుమాని స్తున్నారు. మరణ కారణాలు దర్యాప్తులో తేలాల్సి ఉందన్నారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థిని నందిని (ఫైల్ ఫోటో)

వార్డెన్ శాంతకుమారి సేవలు మరువలేనివి

అనంతపురం న్యూటౌన్, జూన్ 2 ప్రభాతవార్త

నగరంలోని బీసీ స్టడీ సర్కిల్లో మంగళవారం గత నెల పదవీ విరమణ పొందిన నార్పల బీసీ బాలికల హాస్టల్ వార్డెన్ శాంతకుమారి పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసి సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూ కొఠారి, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్లు సుభాషిని, మస్తాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..వార్డెన్ శాంత కుమారి బీసీ హాస్టల్‌లో రోజువారి కూలిగా ఉద్యోగంలోకి చేరి, ఆ తర్వాత రెగ్యులర్ అటెండర్‌గా, ఆ తర్వాత హాస్టల్ వార్డెన్‌గా దాదాపు 40 ఏళ్ల పనిచేశారన్నారు. వార్డెన్ శాంత కుమారి విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేస్తూ విద్యార్థినిలను సొంత బిడ్డలుగా చూసుకుంటున్నారని, హాస్టల్లోనే రాత్రి పగళ్ళు ఉంటూ తన విధులను బాధ్య తగా నిర్వర్తించారని అభినందించారు. వార్డెన్ శాంతకుమారి మాట్లాడు తూ.... తాను 17 ఏళ్ల వయసులోని హాస్టల్లో రోజువారి కూలీగా చేరానన్నా రు. అలా పనిచేస్తూనే ఉద్యోగం రెగ్యులర్ కావడంతో అటెండర్‌గా పోస్టింగ్ తీసుకున్నానని, ఆ తర్వాత డిగ్రీ పూర్తి చేసుకున్న తర్వాత వార్డెన్‌గా పదోన్నతి పొంది విడపనకల్లు, నార్పల బీసీ బాలికల వసతి గృహంలో పనిచేస్తూ ఈ ఏడాది మేలో పదవీ విరమణ పొందాన న్నారు. తన ఉద్యోగ సర్వీసులో చాలా కష్టపడ్డానని, తన విధులను బాధ్యతగా నిర్వర్తించాన న్నారు. తన ఉద్యోగ సర్వీస్‌లో సహకరిం చిన అధికారులు, ఉద్యోగులు, వార్డెన్లు, వర్కర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ రిటైర్డ్ ఉద్యోగులు, రిటైల్ వార్డెన్లు, పలువురు ఎస్సీ, బీసీ హాస్టల్స్ వార్డెన్లు, బీసీ వెల్ఫేర్ జిల్లా కార్యాలయం పర్యవేక్షకులు ఆంజనేయులు, ఉద్యోగులు, వర్కర్లు, శాంత కుమారి కుటుంబ సభ్యులతోపాటు బంధువులు పాల్గొన్నారు.

వార్డెన్ శాంత కుమారిని సన్మానిస్తున్న డీడీ, ఏబీసీ డబ్ల్యూఓలు

గ్రీన్ హౌస్ సాగులో అగ్రగామి

- ఏడారిని పంట భూమిగా మార్చిన చైనా - అనంతపురం జిల్లాలో ఎడారీకరణ హెచ్చరికల నేపథ్యంలో చైనా అనుభవం మనకు చెప్పే పాఠాలు - టి.లక్ష్మినారాయణ

అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో

1990 ఏప్రిల్లో చైనా పర్యటన సందర్భంగా బీజింగ్ సమీపంలోని గ్రీన్ హౌస్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తున్న భారత విద్యార్థి యువజన ప్రతినిధి బృందం. నేటి చైనా వ్యవసాయ విప్లవానికి పునాదులు వేయబడుతున్న దశలో తీసిన అరుదైన చిత్రం అది..... ఇటీవల నేను చదివిన అనంతపురం అర్ధ శుష్క ప్రాంతాలలో భూ క్షీణత, ఇసుక వలసలు, ఎడారీకరణపై శాస్త్రవేత్తల పరిశోధన పత్రం నాకు తీవ్ర ఆందోళన కలిగించింది. బొమ్మనహాల్, బెళుగుప్ప, కణికల్ మండలాలలో నెల క్షీణత, ఇసుక ఆక్రమణ, హగరి (వేదవతి) నది ఎండిపోవడం వంటి పరిస్థితులుభవిష్యత్తులో వ్యవసాయానికి ముప్పుగా మారవచ్చని పరిశోధకులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఎడారులను సైతం వ్యవసాయ భూములుగా మార్చిన చైనా అనుభవం మన ఆలోచనలకు పదునుపెట్టాలి. 1990 ఏప్రిల్ 39 తేదీలలో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ప్రతినిధి బృందంలో సభ్యునిగా నేను ఏఐఎస్ఎఫ్, నాటి ప్రధాన కార్యదర్శిగా చైనాను సందర్శించే అవకాశం పొందాను. చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రజాసంఘాలైన చైనా విద్యార్థి యువజన సంఘాల ఆహ్వానంపై సీపీఐ ప్రస్తుత ప్రధాన కార్యదర్శి కా.డి. రాజా (ఏఐవైఎఫ్, నాటి ప్రధాన కార్యదర్శి), ప్రపంచ శాంతి సంఘం ప్రస్తుత అధ్యక్షులు కా. పల్లబ్ సేన్ గుప్తా (ఐయుఎస్, నాటి ఉపాధ్యక్షులు)తో కలిసి నేను చైనా పర్యటించినప్పుడు అక్కడ వ్యవసాయ ఆధునీకరణ ప్రారంభ దశను ప్రత్యక్షంగా పరిశీలించాను. ఆ సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు వేగం పుంజుకుంటున్నాయి. వ్యవసాయం, పరిశ్రమ, శాస్త్రసాంకేతిక రంగాలను సమన్వయం చేస్తూ, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానిస్తూ, అంతర్జాతీయ వాణిజ్యంపై దృష్టి సారించి, దేశాభివృద్ధికి కొత్త దిశను నిర్దేశిస్తోంది. బీజింగ్ శివార్లలో మేము సందర్శించిన గ్రీన్ హౌస్ వ్యవసాయ క్షేత్రం ఇప్పటికీ నా జ్ఞాపకాలలో నిలిచిపోయింది. శీతాకాలంలో కూడా కూరగాయలు, పండ్లు ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో చైనా ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రోత్సహించింది. ప్లాస్టిక్ కవర్లతో నిర్మించిన సౌర గ్రీన్ హౌస్లు, బిందు సేద్యం, నియంత్రిత సాగు పద్ధతులు అప్పట్లో వినూత్నంగా కనిపించాయి. రైతులు కుటుంబ బాధ్యతా వ్యవస్థలో పంటల ఎంపిక చేసుక ునే స్వేచ్ఛను పొందారు. ప్రభుత్వం మద్దతు, మార్కెట్ సదుపాయాలు, శాస్త్రీయ సలహాలు కలగలిసి వ్యవసాయ ఉత్పత్తిని పెంచాయి. మూడున్నర దశాబ్దాల తరువాత నేడు గ్రీన్ హౌస్ వ్యవసాయంలో చైనా ప్రపంచ అగ్రగామిగా నిలిచింది. ప్రపంచ గ్రీన్ హౌస్ సాగు విస్తీర్ణంలో సుమారు 60 శాతం చైనాలోనే ఉన్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు సూచిస్తున్నాయి. చైనా మొత్తం సాగుభూమిలో గ్రీన్హౌస్ల విస్తీర్ణం శాతపరంగా తక్కువగా ఉన్నప్ప టికీ, కూరగాయలు, పండ్లు, ఉద్యానవన పంటల ఉత్పత్తిలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. టమోటా, దోసకాయ, క్యాప్సికమ్, ఆకుకూరలు, స్ట్రాబెర్రీ వంటి పంటల ఉత్పత్తిలో గ్రీన్ హౌస్ వ్యవస్థలు గణనీయమైన పెరుగుదలకు దోహదపడ్డాయి. నియంత్రిత వాతావరణం కారణంగా నీటి వినియోగం తగ్గడం, తెగుళ్ల ప్రభావం నియంత్రణలోఉండటం, ఏడాది పొడవునా ఉత్పత్తి సాధ్యమవడం ఈ విధానానికి ప్రధాన బలాలు. నేడు అక్కడ స్మార్ట్ గ్రీన్ హౌస్లు, హైడ్రోపోనిక్స్, ఆటోమేటెడ్ నీటిపారుదల, సెన్సార్ ఆధారిత పర్యవేక్షణ, కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతలతో సాగు నిర్వహిస్తున్నారు. పరిమిత భూమిలో అధిక దిగుబడులు సాధిస్తూ ఆహార భద్రతను బలోపేతం చేశారు. చైనా విజయానికి ప్రధాన కారణం దీర్ఘకాలిక ప్రణాళిక. ప్రపంచ జనాభాలో ఐదో వంతు మంది చైనాలో నివసిస్తున్నప్ప టికీ, సాగుభూమి పరిమితంగానే ఉంది. పట్టణీకరణ, నీటి కొరత, నేల క్షీణత, ఎడారీకరణ వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు గీన్ హౌస్ సాగును వ్యూహాత్మకంగా అభివృద్ధి చేసింది. శాస్త్రీయ పరిశోధన, సబ్సిడీలు, గ్రామీణ రుణాలు, మౌలిక సదుపాయాలు, రైతుల శిక్షణకు ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెట్టింది. చైనా అనుభవం మరో ముఖ్యమైన పాఠాన్ని కూడా చెబుతోంది. ఎడారీకరణ, నీటి కొరత, నేల క్షీణత వంటి సమస్యలను కేవలం పర్యావరణ సమస్యలుగా కాకుండా అభివృద్ధి సవాళ్లుగా గుర్తించి, శాస్త్రీయ పరిష్కారాలను అన్వేషించింది. "గ్రీన్ గ్రేట్ వాల్" కార్యక్రమం ద్వారా కోట్లాది చెట్లను నాటి ఇసుక తుఫానులను నియంత్రించింది. బిందు సేద్యం, సౌరశక్తి వినియోగం, రక్షిత సాగు పద్ధతులు కలిసి ఎడారి ప్రాంతాలలో కొత్త అవకాశాలను సృష్టించాయి. ఒకే భూమిపై సౌరశక్తి ఉత్పత్తి, చేపల పెంపకం, వ్యవసాయాన్ని కలిపి అమలు చేస్తోంది. విశేష ఫలితాలు సాధించింది. జన్జియాంగ్, ఇన్నర్ మంగోలియా, నింగ్జియా, గాన్సు వంటి ప్రాంతాలలో భారీ అటవీకరణ, బిందు సిద్యం, గ్రీన్ హౌస్ వ్యవసాయం, చేపల పెంపకం, సౌరశక్తి ప్రాజెక్టులను సమన్వయం చేసింది. గతంలో బీడుభూములుగా ఉన్న కొన్ని ప్రాంతాలు నేడు వ్యవసాయ, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి.

గ్రీన్ హౌస్ సాగును పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం కోసం చైనా నుంచి నేర్చుకోవాల్సి న పాఠాలు:

అనంతపురం జిల్లాలో భూ క్షీణత, ఇసుక వలసలు, నీటి కొరత, ఎడారీకరణ హెచ్చరికలు పెరుగుతున్న నేపథ్యంలో చైనా అనుభవం ఒక విలువైన పాఠంగా నిలుస్తుంది. శాస్త్రీయ పరిశోధన, నీటి నిర్వహణ, అటవీకరణ, బిందు సేద్యం, రక్షిత సాగు, పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని సమగ్ర అభివృద్ధి వ్యూహంగా అమలు చేయడం ద్వారా చైనా గణనీయమైన ఫలితాలను సాధించింది. ప్రకృతి పరిమితులు అభివృద్ధికి అడ్డంకులు కావని, సరైన ప్రణాళిక, రాజకీయ సంకల్పం, ప్రభుత్వ పెట్టుబడి, ప్రజల భాగస్వామ్యం ఉంటే కరువు ప్రాంతాలను కూడా సుసంపన్న ప్రాంతాలుగా మార్చవచ్చని చైనా నిరూపించింది. అనంతపురం జిల్లాలోని బొమ్మనహాల్, బెళుగుప్ప, కణేకల్ ప్రాంతాల భవిష్యత్తును రక్షించడానికి కూడా ఇదే తరహా దీర్ఘకాలిక దృక్పథం, శాస్త్రీయ కార్యాచరణ అత్యవసరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అంకితభావంతో యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలి. ఎండిపోయిన హగరి నదిని పునరుజ్జీవింపజేయాలి. కరువు ప్రాంతాలను కూడా ఉత్పాదక ప్రాంతాలుగా మార్చడం సాధ్యమేనన్న సంకల్పాన్ని, విశ్వాసాన్ని ప్రజల్లో పాదుకొల్పాలి.

వ్యవసాయ సంస్కరణలు : 1978లో డెంగ్ జియావోపింగ్ చైనాలో సంస్కరణల అమలుకు పూనుకున్నారు. ఆర్థిక సంస్కరణల శకం ప్రారంభమయ్యింది. 1990 దశకంలో వేగవంతమైంది. గ్రామీణ కమ్యూన్లు గృహ వ్యవసాయ బాధ్యతాయుత వ్యవస్థల వైపు మారాయి. వ్యవసాయ ఆధునీకరణ ఒక జాతీయ ప్రాధాన్యతగా మారింది. మేము వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించినప్పుడు భూ యాజమాన్య హక్కు, పంటల సాగు వ్యవసాయ ఉత్పత్తుల ధరలు మార్కెటింగ్ సదుపాయాలు, వ్యవసాయాధారిత పరిశ్రమలు, వగైరా అంశాల గురించి అడిగి, అవగాహన పెంచుకునే ప్రయత్నం చేశాను. వ్యవసాయ రంగంలో సమగ్రమైన సంస్కరణలు అమలవుతున్నాయని, సమిష్టి వ్యవసాయం స్థానంలో కుటుంబ బాధ్యత వ్యవస్థ అమల్లోకి వచ్చిందని, భూమి మరియు కొన్ని ప్రధానమైన ఉత్పత్తి సాధనాలపై ప్రభుత్వ యాజమాన్యం కొనసాగుతున్నదని, ఒప్పంద భూమి (కుటుంబం లీజుకు తీసుకున్న భూమి)లో ఏ పంట పండించాలనే దానిపై రైతులే స్వంత నిర్ణయాలు తీసుకోవచ్చుని, వ్యవసాయ ఉత్పత్తుల్లో సగభాగాన్ని ప్రభుత్వం దానిపై రైతులే స్వంత నిర్ణయాలు తీసుకోవచ్చుని, వ్యవసాయ ఉత్పత్తుల్లో సగభాగాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వమే విధిగా కొంటుందని, మిగిలిన సగభాగాన్ని సంతల్లో (బహిరంగ మార్కెట్స్) అమ్ముకునే "బహుళఅంచెల ధరల వ్యవస్థ" అమల్లో ఉన్నదని, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో స్వేచ్ఛాయుత రైతు మార్కెట్లను స్థాపించడానికి కూడా ప్రభుత్వం ప్రోత్సాహం అందజేస్తున్నదని చెప్పారు. ఈ వ్యవస్థను ఏర్పాటు చేసిన తరువాత వ్యవసాయ ఉత్పత్తి పెరిగిందని చెప్పారు. ఉష్ణోగ్రత మరియు వెలుతురు నియంత్రణ ద్వారా పంటలను పండించే కాలాన్ని పొడిగించడానికి "గ్రీన్ హౌస్" సాగు పద్ధతిని అమలు చేస్తున్నట్లు చెప్పారు. వాటిల్లో బహుళ పంటలు బహుళ అంతస్తుల్లో సాగు చేస్తున్నట్లు, ముఖ్యంగా పండ్లు, కూరగాయలు పండిస్తున్నట్లు, వనరుల వినియోగం మరియు ఆహార ఉత్పత్తిలో స్థిరత్వాన్ని సాధించామన్న ధీమా వ్యక్తంచేస్తూ వ్యవసాయదారులు సమాధానాలు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పబడ్డాయని, వాటిల్లో గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించబడుతున్నదని, వ్యవసాయ పనులు లేని కాలంలో కొందరు పట్టణ ప్రాంతాలకు వెళ్ళి వ్యవసాయేతర పనులకు సంబంధించిన ఉపాధి పొందుతుంటామని చెప్పారు.

ఎఫ్ఎల్ఎన్ తరగతులకు ఉపాధ్యాయులు తాము పాల్గొనే అనుకూల ప్రదేశంలో శిక్షణకు అవకాశం కల్పించాలి - ఎపిటిఎఫ్ నేతల డిమాండ్

అనంతపురం న్యూటౌన్, జూన్ 2 ప్రభాతవార్త

జూన్ 4వ తేదీ నుంచి నిర్వహించే ఎఫ్ఎల్ఎన్ తరగతుల్లో ఉపాధ్యాయులు తమకు అనుకూలమైన ప్రదేశాల్లో ఎక్కడైనా పాల్గొనే విధంగా అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటిఎఫ్), డీఈఓ కార్యాలయంలో శ్రీనివాసులుకి వినతిపత్రం సమర్పించారు. ఎంటిఎస్ ఉపాధ్యాయులకు మార్చి, ఏప్రిల్ నెలల జీతాలు కొన్ని చోట్ల ఇంతవరకు చెల్లించలేదు. సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి జీతాలు మంజూరు చేయాలి. 100 రోజుల కార్యక్రమంలో పాల్గొన్న 10వ తరగతి ఉపాధ్యాయులకు సిసిఎల్, 2025లో అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో పాల్గొన్న వారికి వేసవి సెలవులలో నీలివి తరగతుల్లో పాల్గొన్న వారికి సంపాదిత సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.నరేష్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి జి.పాతిరెడ్డి, రాష్ట్ర బి.వీ.ల కమిటీ మెంబర్ గురురాజా, రాష్ట్ర కౌన్సిలర్ జె. వెంకటేశులు, జిల్లా ఉపాధ్యక్షులు, జి.సూర్యనారాయణ, సీనియర్ నాయకులు కె.వెంకట రాముడు, ఓబన్న, పర్వతయ్య, జె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ వర్క్‌షాప్‌కు హాజరైన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జూన్ 2 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో మంగళవారం నిర్వహించిన ఎస్ఐఆర్ (స్పెషల్) ఇంటెన్సివ్ రివిజన్ వర్క్ షాప్‌కు కదిరి ఎమ్మెల్యే కందికు ంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్య మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పార్లమె ంట్ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ జాబితాల ప్రక్షాలన, దొంగ ఓట్ల గుర్తింపు, అనర్హుల పేర్లు తొలగింపు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే అంశాలపై చర్చించారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా బూత్ స్థాయి అధికారులకు అవసరమైన సూచనలు ఇవ్వాలని త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతం సంస్థాగత నిర్మాణం పార్టీ కార్యక్రమాలపై చర్చించినట్లు సమాచారం. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు, సంక్షేమ పథకాలు, పార్టీ కార్యకలాపాలను గ్రామీణ స్థాయిలో కార్యకర్తలను కలుపుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశ నిర్దేశం చేసినట్లు పార్టీ నాయకుల ద్వారా అందిన సమాచారం. ఈ వర్క్ షాప్‌లో అన్ని నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఐఆర్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

మౌళికవసతులను పరిష్కరించిన అధికారులు

బుక్కరాయసముద్రం జూన్ 2 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని కొట్టాలపల్లి గ్రామంలో ఈ నెల 1న పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపి అంబికా లక్ష్మినారాయణ, స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ గ్రామంలో పర్యటించగా గ్రామస్తులు తాగునీరు,విద్యుత్ ఇతర సమస్యలు ఉన్నాయని వారి దృష్టికి తీసుకపోగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వెంటనే స్పందించి సంబందిత అధికారులు, ఇన్‌చార్జి ఎంపిడిఓ సదాశివా,పంచాయితీ కార్యదర్శి టి. పెద్దశ్రీనివాసులు తో చర్చించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు .ఎమ్మెల్యే సహకారంతో మంగళవారం పంచాయితీ కార్యదర్శి టి. పెద్దశ్రీనివాసులు పర్యవేక్షణలో గ్రామంలో చెడిపోయిన బోరును మరమత్తులు చేయించి గ్రామ ప్రజలకు తాగునీరును అందించారు. వాటితోపాటు ఎస్సీకాలనిలో పాడైపోయిన వీధిలైట్ల స్థానంలో కొత్తలైట్లు వేయడంతో ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతోపాటు పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ లైట్లను ఏర్పాటు చేస్తున్న పంచాయితీ సిబ్బంది

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా శివప్రసాద్

అనంతపురం న్యూటౌన్, జూన్ 2 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా జె.శివప్రసాద్‌ను నియమిస్తూ ఆ సంస్థ స్టేట్ డైరెక్టర్ ఎ.కృష్ణమోహన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో పనిచేస్తున్న జిల్లా కార్యదర్శి పి.రమ జనవరి లో పదవీ విరమణ పొందారు. దీంతో జిల్లా కేంద్రంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ గా పనిచేస్తున్న కమ్మన్న కు (ఎఫ్ఎసి) కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఆస్థానంలోకి తిరుపతి గ్రేడ్ 1 లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న జె.శివప్రసాద్‌కు జిల్లా కార్యదర్శిగా పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేస్తూ స్టేట్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. నూతన కార్యదర్శి ఈ వారంలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శివప్రసాద్

ఉచిత కంటి వైద్య సేవలు

అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో

ఉదయం సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్‌ని విజన్ ప్లస్ ఐ హాస్పిటల్ మేనేజింగ్ పార్టనర్ శాలి దాదా గాంధి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. శ్రీసత్యసాయి జిల్లాలో మొట్టమొదటి సారి పోలీస్‌శాఖకు చెందిన కుటుంబ సభ్యులకు, ఉద్యోగస్తులకు ఆరోగ్య భద్రత ద్వారా కంటికి సంబంధిచిన వైద్య సేవలు ఉచితముగా చేయబడును ఆరోగ్య భద్రత స్కీమ్ ద్వారా చేయబడును అని తెలియజేశారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. అలాగే కంటికి సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కారం కోసం సత్యసాయి జిల్లాలో మొట్టమొదటి ఆరోగ్య భద్రత స్కీమ్ మన కదిరి పట్టణంలో విజన్ ప్లస్ కంటి ఆసుపత్రి సైదాపురంలో ఉన్నది అని తెలియచేసారు.

ఎస్పీకి పుష్పగుచ్చాలు అం దజేస్తున్న ఐ ఆసుపత్రి శాలి దాదా గాంధీ

CHANGE OF NAME

I MOHAMMED ASLAM (old name) S/O NIMKAMPALLI AMEER KHAN. D.No: 18-12-8, AZAD NAGAR, HINDUPUR, Sri Sathya Sai District, A.P,. Changing MY NAME From **MOHAMMED ASLAM** (old name) To **MOHAMMED ASLAM KHAN** (new name) Hence forth I am being called as **MOHAMMED ASLAM KHAN** (NEW NAME) FOR ALL PURPOSES

04ATP02.qxd:04ATP02.qxd 03/06/26 11:59 PM Page 1

కార్యకర్తల సంక్షేమానికే ప్రమాద బీమా పథకం అమలు

- తెలుగుదేశం పార్టీ జిల్లా సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

- ఇరువురికి రూ.5 లక్షల వంతున మంజూరైన బీమా ధ్రువీకరణ పత్రాల పంపిణీ

ఉరవకొండ, జూన్ 2 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్య తనిస్తోందని ఆ పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసు లు అన్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని రాంనగర్‌లోగల తన స్వగృహంలో మంగళవారం ఆయన పార్టీ కార్యకర్తల బాధిత కుటుంబాలకు టీడీపీ బీమా మంజూరు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని కూడేరు మండలం జల్లిపల్లి గ్రామా నికి చెందిన దివంగత సరస్వతి కుటుంబానికి మంజూరైన 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా మంజూరు ధ్రువీకరణ పత్రాన్ని ఆమె భర్త కురుబ బాలరాజుకు అందించారు. అదేవిధంగా బెలుగుప్ప మండలం అంకంపల్లి గ్రామానికి చెందిన దివంగత ఆవుల హనుమంతరాయుడు కుటుంబానికి మంజూరైన ప్రమాద బీమా ధ్రువీకరణ పత్రాన్ని ఆయన భార్య ఆవుల లక్ష్మిదేవికు అందజేశారు. ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులు మాటా్లడుతూ పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసిన ప్రతి కార్యకర్త కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. ప్రమాద బీమా మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్థిక భరోసా కల్పించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజే శాయి. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

పేదల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయం - మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

ఓబుళదేవరచెరువు, జూన్ 2, ప్రభాతవార్త :

పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. ఓడి చెరువు మండలంలోని కొండకమర్ల గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన శిబిరాన్ని పరిశీలించి, వైద్య సేవలు పొందుతున్న ప్రజలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ..ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు చేరువ అవుతున్నాయని పేర్కొన్నారు. శిబిరంలో పలువురు వైద్య నిపుణులు పాల్గొని రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులను అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం రమా దేవి హాస్పిటల్‌కు చెందిన డాక్టర్లు వెంకటేష్, మనోహర్‌లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి శాలువాతో సన్మానించి వారి సేవలను అభినం దించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, మండల టీడీపీ కన్వీనర్ జయచంద్ర, మైనార్టీ ఫెడరేషన్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అల్లాబకష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నిజాం, కంచి సురేష్, జాకిర్, ఇడగుట్ట ఆంజనేయులు, బాలకృష్ణారెడ్డి, సురేష్, ఇర్షాద్, షానవాజ్, సన్నగాళ్ల గంగాద్రి, మల్లా పల్లి ఓబుల్‌రెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, టీడీపీ నాయకులు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

నత్తనడకన నూతన తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు పనులు..!

-గుంతలు తవ్వి వదిలేయడంతో పక్షం రోజులుగా ఇబ్బందులు -నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరుగని పైప్‌లైన్ పనులు - నాశిరకం పైపులను తిరస్కరించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

ఉరవకొండ, జూన్ 2 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం నుండి పాత స్టేట్ బ్యాంకు భవనం వరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రధాన తాగునీటి పైప్‌లైన్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పక్షం రోజుల క్రితం రోడ్డు ప్రక్కన గుంతలు తవ్వి వదిలేయడంతో అటు వాహనదారులు, ఇటు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురుస్తున్న ఈ సమయంలో పైప్‌లైన్ గుం తలు నిండిపోయి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాల యం నుండి బాలాజీ పిక్చర్ ప్యాలెస్ ఎదురుగా ఉన్న ఎస్సీ కాలనీలోని కొండపైగల జీఎల్ఎస్ఆర్‌కు, తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలోని ఓహెచ్ ఎస్ఆర్‌కు ఒకే పైప్‌లైన్ ఉండటంతో నీటి పంపింగ్‌కు ఇబ్బందులు తెలెత్తుతుండటంతో 2 లక్షల రూపాయల మండల పరిషత్ నిధులతో తహశీల్దార్ కారా్యలయ ఆవరణ ంలోని ఓహెచ్ఎస్ఆర్‌కు ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటుకు నిర్ణయించారు.

ఈ క్రమంలో పనులు ప్రారంభించగా సదరు కాం ట్రాక్టర్ నాశిరకం మెటీరియల్ తెప్పించి పనులు పూర్తికు ఉపక్రమించగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వ్యతిరేకించిన క్రమంలో పనులు ఆగిపోయినట్లు తెలుసో ్తంది. కాంట్రాక్టర్ తెచ్చిన నాశిరకం పైపులతో నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని ఆలోచించి నాణ్య మైన మెటీరియల్ తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. పనిని సైతం సదరు కాంట్రాక్టర్‌ను తప్పించి మరో కరికి అప ్పగించాలని యోచిస్తున్నట్లు సమాచారం. ప్రమాదాలు చోటు చేసుకోకముందే పనులు నాణ్యంగా త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నాశిరకం పైప్‌లు తీసుకురావడంతో తిరస్కరించిన మాట వాస్తవమే : ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ ఐజయ్యను 'ప్రభాతవార్త' వివరణ కోరగా కాంట్రాక్టర్ పైప్‌లైన్ ఏర్పాటుకు నాశికరం పైపులు తీసుకురావడంతో తిరస్కరించామని ఈక్రమంలోనే పనులు నిలిచిపోయాయన్నారు. పనులు నాణ్యతగా మరో రెండు మూడు రోజుల్లో పూర్తి చేస్తామని ఏఈఈ పేర్కొన్నారు.



పైప్‌లైన్ కోసం గుంతలు తవ్వి వదిలేసిన దృశ్యం



నూతన పైప్‌లైన్ ఏర్పాటుకు తెచ్చిన నాశిరకం పైపులు

అర్హులైన ప్రతి ఓటును కాపాడుదాం..

- ఎస్ఐఆర్‌పై బిఎల్ఎల అప్రమత్తత ఎంతో అవసరం

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జూన్ 2 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును కాపాడుదామని అదే సందర్భంలో అనర్హులైన ఓటర్లపై దృష్టి సారించాల్సిన బాధ్యత బిఎల్ఏలపైనే ఉందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మంగళవారం ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై బూత్ 11 ఏజెంట్ల (బిఎల్ఎ)లకు వలఅవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి అర్బన్ నియోజకవర్గ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని బిఎల్ఎలు పార్టీ నేతలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎల్ఆర్ఐ)పై పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ప్రతి ఓటు ఎంతో కీలకమని ఎస్ఐఆర్ ద్వారా అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత బిఎల్ఏలపైనే ఉందన్నారు. పార్టీ బూతుస్థాయిలో బలంగా ఉండటం ఎన్నికల విజయానికి ఎంతో కీలకంగా మారుతుందన్నారు. ఎస్ఆర్ఐ ప్రక్రియ కొనసాగినంత కాలం ప్రతి కార్యకర్త బాధ్యతా యుతంగా పని చేస్తూ ఓటర్లతో సంబంధాలను కొనసాగించాలని సూచించారు. స్థానిక నేతలతో బిఎల్ఎలు సమన్వయం చేసుకుంటూ అంతా కలిసి పని చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత ఉందని ఇలాంటి సమయంలో వైసిపి మద్దతు దారులు, సానుభూతి పరుల ఓట్లు తొలగించే అవకాశాలు ఉంటాయని హెచ్చరించారు. తమిళనాడు, పశ్చిమ బెంగాళ్‌లో ఓట్ల తొలగింపు వివాదాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఎస్ ఆర్ఐ జరిగే సమయంలో అధి. కారులపై కూడా ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుందని, పార్టీ బిఎల్ఎలు ప్రతి పరిణా మాన్ని నిశితంగా పరిశీలిస్తూ ఉండా లని సూచించారు. ఎస్ ఆర్ఐ ప్రక్రియలో ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని ఆ యన సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఐ కోఆర్డినేటర్ గోపినాథ్, ఎస్ఆర్ఐ ప్రక్రియపై బిఎల్ఎలకు, నేతలకు సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీ లకులు తిప్పేస్వామిల తోపాటు పలువురు వైసిపి నేతలు, బిఎల్ఏలు హాజరయ్యారు.



మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు

అమరావతిలో ఏపిఐసి ల్యాబ్స్‌ను స్థాపించడానికి అవగాహన ఒప్పందం

అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ యొక్క ఆవిష్కరణ, తయారీ పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టిఐహెచ్), కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఆర్‌టిఐహెచ్ అమరావతి హబ్‌లో అడ్వాన్స్‌డ్ ప్రోటోటైపింగ్, ఇన్నోవేషన్ సెంటర్ (ఏపిఐసి ల్యాబ్స్)ను స్థాపించడానికి ఒక అవగాహన ఒప్పందం చేసుకుని వాటిపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌టిఐహెచ్ గ్రూప్ సీఈఓ, ఐఏఎస్ అధికారిణి ధాత్రి రెడ్డి, కియా ఇండియా నుండి ముఖ్య పరిపాలనా అధికారి టే హ్యూన్ కిమ్; లీగల్, కంప్లయన్స్, కార్పొరేట్ అఫైర్స్, సిఎస్ఆర్ పిఆర్ విభాగపు సీనియర్ సలహాదారు జుంగో ఆన్, కియా ఇండియా ప్రిన్సిపల్ అడ్వైజర్ డా.టి.సోమశేఖర రెడ్డి సహా సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. ఆధునిక తయారీ, పారిశ్రామిక నైపుణ్యంతో ఒక పటిష్టమైన ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను సృష్టించాలనే ఆర్‌టిఐహెచ్ అన్వేషణలో కియా ఇండియాతో ఈ భాగ స్వామ్యం తదుపరి పెద్ద ముందడుగు కాబోతోంద న్నారు. ఈ కేంద్రం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్, స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, మొబిలిటీ టెక్నాలజీస్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, ఇతర డీప్‌టెక్ రంగాల వంటి అభివృద్ధి చెందు తున్న రంగాలలో ఆవిష్కరణలను వేగవంతం చేస్తుందన్నారు. కియా ఇండి యా గురించి ఏప్రిల్ 2017లో, అనంతపురం జిల్లాలో ఒక కొత్త తయారీ కేంద్రాన్ని నిర్మించడానికి కియా ఇండియా, భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో ఒక అవగా హన ఒప్పందం కుదుర్చుకుంది. కియా ఆగస్టు 2019 లో భారీ ఉత్పత్తిని ప్రారంభించింది మరియు 3,00,000 యూనిట్ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఏప్రిల్ 2021లో, కియా ఇం డియా తన కొత్త బ్రాండ్ గుర్తింపు "మూవ్‌మెంట్ దట్ ఇన్‌స్పైర్స్" కు అను గుణంగా తనను తాను పునఃరూపకల్పన చేసుకుంది. వినూత్న ఉత్పత్తులు, సేవల మద్దతుతో వినియోగదారులకు అర్థవంతమైన అనుభవా లను అందించడమే దీని లక్ష్యం. ఈ కొత్త బ్రాండ్ గుర్తింపు కింద, కియా కొత్త ప్రమాణాలను సాధించడానికి, వినియోగదారులను మరింతగా ఎదగడా నికి, మరింతగా సాధించడానికి ప్రేరేపించడానికి మార్గాలను అన్వేషిస్తోంది. కియా ఇండియా తన అనంతపూర్ ప్లాంట్ నుండి దాదాపు 15 లక్షల వాహ నాలను పంపిణీ చేసింది, ఇందులో 12 లక్షలకు పైగా దేశీయ అమ్మకాలు, 367 లక్షలకు పైగా ఎగుమతులు ఉన్నాయి. భారతీయ రహదారులపై 49.5 లక్షలకు పైగా కనెక్టెడ్ కార్లతో, ఇది దేశంలోని కనెక్టెడ్ కార్ల అగ్రగా ములలో ఒకటిగా నిలిచింది. ఈ బ్రాండ్ 370 నగరాల్లో 819 టచ్‌పాయి ంట్‌లతో విస్తృతమైన నెట్‌వర్క్‌ను కలిగి ఉంది, దీనిని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టింది.



ఒప్పందాన్ని కుదుర్చుకుంటున్న దృశ్యం

పట్టుపరిశ్రమ ప్రగతిపై లక్ష్యాల సాధనకు కృషి చేయండి - జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా, జూన్ 02, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో పట్టుపరిశ్రమ (సెరికల్చర్) అభివృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయంగా అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ కన్ఫారెన్స్ హాల్ నందు సెరికల్చర్ శాఖ జాయింట్ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్లు, క్షేత్రస్థాయి సిబ్బందితో కలెక్టర్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కీలక ఆదేశాలు జారీ చేశారు. 202627 సంవత్సరానికి గానూ జిల్లాలో కొత్తగా 10,000 ఎకరాల్లో మల్బరీ సాగు విస్తరణ లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ లక్ష్యాలను గ్రామ స్థాయి సిబ్బందికి కేటాయించి విజయవంతం చేయాలన్నారు. ఇందులో 4,000 ఎకరాలను ఉపాధి హామీ పథకం కింద అనుసంధానం చేయాలని స్పష్టం చేశారు. సాగు విస్తీర్ణమంతా తప్పనిసరిగా ఖిఇపంటఖి పోర్టల్‌లో నమోదు కావాలన్నారు. క్షేత్రస్థాయి అధికారుల టూర్ డైరీలను క్రమం తప్పకుండా సమర్పించాలని, అర్హులైన రైతుల గుర్తింపు సకాలంలో పూర్తి కావాలని చెప్పారు. రైతుతో కలెక్టర్ నేరుగా ఫోన్ ద్వారా సంభాషించారు. ఈ కార్యక్రమం లో సెరికల్చర్ జాయింట్ డైరెక్టర్ ఎస్. శోభారాణి, సెరికల్చర్ మడకశిర ఏడి హెచ్.హనుమంతరాయ, సెరికల్చర్ కదిరి ఏడి డా. డి.వెంకటస్వామి నాయక్, సెరికల్చర్ హిందూపూర్ ఏడి జె.హంపయ్య, సెరికల్చర్ సిబ్బంధి పాల్గొన్నారు



మాట్లాడుతున్న కలెక్టర్ శ్యాంప్రసాద్

చినుకురాలినా..చిగురు కదిలినా..చీకటే.!

: అప్రకటిత కోత..జనానికి వాత..! - తరచూ మరమ్మతులే..అయినా జాగారణే..!

తాడిపత్రి, జూన్2, ప్రభాతవార్తః

జిల్లా, నియోజకవర్గం, రాష్ట్ర స్థాయిలో విద్యుత్తు సేవలను పరిశీలించినట్లైతే ఇక్కడ చాలా లోపాలు ఉన్నాయి. పనితీరు మెరుగు పరుచుకోవాలంటూ ప్రజల ముంగిటే యాడికి పర్యటనలో విద్యుత్తు ఎస్ఈ శేషాద్రిని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించిన విషయం విదితమే. ఇక ఇటీవల విద్యుత్తు అధికారుల సమావేశంలో విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో విద్యుత్తు వినియోగం భారీగా పెరిగినా ఎక్కడా విద్యుత్తు అంతరాయం కలిగించొద్దంటూ సూచించడం విశేషం. ఎక్కడెక్కడ లోపాలున్నాయి..విద్యుత్తు సమస్యలు ఎక్కడున్నాయి..భవి ష్యత్తులో వాటి పరిష్కారానికి చక్కటి కార్యాచరణ రూపొందించుకోవడానికి ఉద్దేశించిన 'కరెంటోళ్ల జనం బాట్లతో వినియోగదారుల్లో ఆశలు రేకెత్తాయి. అయితే ఇవేవీ తరచూ తలెత్తే విద్యుత్తు అంతరాయాన్ని ఆపలేకపో తున్నాయి. తరచూ విద్యుత్తు అంతరాయంతో అన్ని వర్గాల ప్రజలు అవస్థలకు గురవుతున్నారు. వేదిస్తున్న సిబ్బంది కొరత, సామాగ్రి సమస్య, కాలం తీరిన విద్యుత్తు స్తంభాలు, పరికరాలు వెరసి అటు వినియోగదారులను, ఇటు సంబంధిత అధికారులను సతమతానికి గురిచే స్తున్నాయి. వర్షా కాలం మొదలయ్యిందంటే చాలు జనంలో వణుకు ప్రారంభమవుతోంది. చినుకురాలినా..గాలికి చెట్టు చిగురు కదిలినా చీకట్లు ఆవరిస్తున్నాయి. ఇక బోయ రెడ్డిపల్లి,నిట్టూరు, పెండేకల్లు,చింతలాయపల్లి వంటి గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయం ఏర్పడ ితే విద్యుత్తు పునరుద్ధరణ ఎప్పు డు జరుగుతుందో చెప్పే నాథుడే ఉండరని ఆయా గ్రాాల ప్రజలు వాపోతున్నారు. మరమ్మతుల కు గుర య్యే అవకా శమున్న పరికరాలను ముందస్తుగా మా ర్చి జరగబోయే అంత రాయాన్ని ఆపే పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదని వినియోగ దారులు విమర్శిస్తు న్నారు. కాసుల మీద ఉన్న శ్రద్ధ వినియో గదా రుల సేవల మీద లేదని విద్యుత్తు శాఖపై జనం దుమ్మెత్తిపోస్తున్నారు. తాడిపత్రి, యాడికి ప్రాంతాల్లో వర్షా కాలం వస్తే ఏర్పడే అంతరాయాన్ని తలచుకొని తద్వారా తలెత్తే దోమల బెడదను, చీకట్లను ఊహించుకుంటే చాలు జనం అసహనానికి గురవుతున్నారు. ఉక్కపోత ఊపిరాడనివ్వ డం లేదని, కొద్దిసేపు విద్యుత్తు సరఫ రా ఆగినా భరించలేని పరిస్థితి నెలకొందని జనం పేర్కొంటున్నారు. ఓవర్ లోడ్, లోడ్ రిలీఫ్, చెట్లకొమ్మల తొలగింపు, నిర్వహణల పేరుతో గంటల తరబడి సరఫరా నిలిపివేస్తున్నారు. లోవోల్టేజి సమస్యలతో లోడు పెరిగి పరి వర్తకాలు ట్రిప్ అయిపోతున్నాయని, సబ్ స్టేషన్ల సంఖ్య పెరిగినా సమస్యలు తీరడం లేదని వినియోగదారులు చెబుతున్నారు. కాలం చెల్లిన విద్యుత్తు పరికరాలతోనే తరచూ అంతరాయం ఎక్కువగా ఉంటోందనే వాదన ఎక్కు వగా వినిపిస్తోంది. ఉన్నతాధికారులు ఇక్కడి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు.

విద్యుత్తు సబ్ స్టేషన్

పుట్టపర్తి అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయండి

- సీఎంను ప్రత్యేకంగా కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, జూన్ 02, ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి ప్రత్యేక సహకారం అందించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. విజయవాడలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తాగునీరు, సాగునీరు, రహదారులు, మౌలిక వసతులు, పర్యాటక అభివృద్ధి వంటి అంశాలపై సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు.

ఆమడగూరు, ఓడిచెరువు, నల్లమాడ మండలాల సమగ్ర తాగునీటి పథకానికి రూ.298 కోట్లు మంజూరు చేయాలని, అలాగే పుట్టపర్తి మున్సిపాలిటీలో ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.80 కోట్లు కేటాయించాలని కోరారు. బుక్కపట్నం చెరువు ముంపు కారణంగా నష్టపోయిన పుట్టపర్తి, కొత్తచెరువు మండలాల రైతులకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా నియోజకవర్గం లోని మౌలిక వసతుల అభివృద్ధికి రూ.14 కోట్లు మంజూరు చేయాలని కోరారు. పుట్టపర్తి, నల్లమాడ, ఓడిచెరు, మహమ్మదాబాద్, కొక్కంటి క్రాస్ వరకు జాతీ య రహదారి మంజూరు చేయాలని, అలాగే హంద్రీనీవా నీటిని చెరువులకు అందించేందుకు 193 చెరువులు, రెండు రిజర్వాయర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి భూసేక రణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలను అనుసంధాని స్తూ పర్యాటక అభివృద్ధికి దోహదపడే విధంగా రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే సిం ధూరరెడ్డి కోరారు. ఎమ్మెల్యే ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. నియో జకవర్గ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

అభివృద్ధి పనులు సమస్యలపై సీఎంకు విన్నవించిన పరిటాల సునీత, శ్రీరామ్

ధర్మవరం, జూన్ 2, ప్రభాతవార్త

రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని కీలక అభివృద్ధి పనులు, సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని మంగళవారం ఉదయం కలవడం జరిగింది. చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఎస్ఐఆర్‌పై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న సందర్భంలో ముఖ్యమంత్రి గారితో సచివాలంలో ప్రత్యేకంగా భేటీ కావడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ పరిటాల సునీతమ్మ గారితో కలిసి కొన్ని విషయాలకు సంబంధించి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానంగా జీడిపల్లి పేరూరు రిజర్వాయర్ కాలువ కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం గురించి ప్రస్తావించాచు. పరిటాల రవీంద్ర సాగునీటి పథకానికి 2018 లోనే భూసేకరణ చేశారని అయితే అప్పట్లో ప్రభుత్వం మారడం వల్ల వైసిపి వారు ఈ ప్రాజెక్టును పూర్తిగా పక్కన పడేశారని తెలిపాము. ఈ ప్రాజెక్ట్ కోసం రైతులు ప్రభుత్వంపై నమ్మకంతో దాదాపు వెయ్యి ఎకరాల వరకు భూములు ఇచ్చారని ముఖ్యమంత్రి గారికి తెలియజేశాము. 201819లో కేవలం 95 ఎకరాలకు మాత్రమే రూ.5.20 కోట్ల పరిహారం చెల్లించగా, మిగిలిన 915 ఎకరాలకు సంబంధించిన సుమారు రూ.50.75 కోట్ల పరిహారం ఇప్పటికీ చెల్లించలేదని, భూములు కోల్పోయిన రైతులు గత ఎనిమిదేళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్నారని.. భూములు కోల్పోవడంతో పాటు పంటల ఆదాయాన్ని కూడా కోల్పోయారని వివరించాము. అలాగే అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల రైతాంగానికి సాగు, తాగునీటి భద్రత కల్పించేందుకు హంద్రీనీవా మెయిన్ కెనాల్‌ను పీఏబీ ఆర్ కుడి కాలువతో అనుసంధానం చేయాలని కోరాము. 150 క్యూసెక్కుల నీటిని 70 రోజులపాటు విడుదల చేసే విధంగా 0.90 టీఎంసీ నీటి కేటాయింపు అవసరం ఉందని ఈ లింక్ ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు రూ.4.50 కోట్ల వ్యయం అవసరమవు తుందని తెలిపాము. మరోవైపు రాప్తాడు వ్యవసాయ మార్కెట్ కమిటీకి భూమి కేటాయింపుపై ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశాము. ధర్మవ రం నియోజకవర్గంలో రహదారి, వంతెన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశాము. ధర్మవరం - ఎన్.హెచ్ 42 రహదారిపై దెబ్బతిన్న కాజ్‌వేకు అత్యవసర మరమ్మతులు చేపట్టాలని కోరాము. ఈ కాజ్‌వే మరమ్మతుల కోసం రూ.90 లక్షలు మంజూరు చేయాలని కోరడం జరిగింది.



అభివృద్ధి పనులు సమస్యలపై సీఎంకు విన్నవించిన పరిటాల సునీత, శ్రీరామ్

అప్పుల బాధ తాళలేక తల్లి కొడుకు ఆత్మహత్య కుమార్తె పరిస్థితి విషమం

హిందూపురం టౌన్ జూన్ 02 ప్రభాతవార్త

హిందూపురం మండలం బీరేపల్లి గ్రామంలో అప్పుల బాధ తాళలేక గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళ తన ఇద్దరు పిల్లలకు కూల్ డ్రింకులో విషపూ రితమైన పదార్థం కలిపి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇందులో తల్లి లక్ష్మి, కుమారుడు రిషి 11, మృతి చెందగా కుమార్తె శ్రీ నిధి బెంగ ళూరు లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.

సంబంధించి వివరాలు ఇలా ఉన్నా యి. బీరేపల్లి గ్రామానికి చెందిన ముద్దప్ప, లక్ష్మి దంపతులు చిన్న పాటి వ్యాపారం చేసుకుని జీవనం సాగించేవారు వారికి ఓ కుమారుడు కుమార్తె ఉన్నారు కుటుంబ జీవనోపాధితో పాటు చిన్నపాటి వ్యాపారానికి ప్రైవేటు ఫైనాన్స్‌లు ఇతర ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు చేశారు. చేసిన అప్పులు తిరిగి చెల్లించకపోవడంతో అప్పు ఇచ్చిన వ్యక్తుల నుండి ఒత్తిళ్లు ఎక్కువ గావడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న సమీప బంధువులు వెంటనే తల్లి బిడ్డలను హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా హిందూపురం ప్రభు త్వాసుపత్రిలో చికిత్స పొందుతూ రిషి మృతిచెందగా తల్లి లక్ష్మి పరిస్థితి విషమించడంతో అనంతపురంకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. కుమార్తె శ్రీనిధి బెంగళూరులో చికిత్స పొందుతోంది. మృతదేహా లను పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



ఆత్మహత్యకు పాల్పడిన తల్లి, కొడుకు, కుమార్తె

నేటి నుంచి రూ. 1.50 కోట్లతో గుడ్డం కోనేరు అభివృద్ధి పనులు

కొండరాయిని బ్లాస్ట్ చేసి విస్తరణ

హిందూపురం జూన్ 2 ప్రభాతవార్త

పట్టణంలోని గుడ్డం రంగనాథ స్వామి దేవాలయం వద్ద గణేష్ నిమజ్జనం కోసం వినియోగించే కోనేరు అభివృద్ధికి బాలకృష్ణ కృషితో నుంచి రూ. 1.50 కోట్లు మంజూరు కాగా పనులు బుధవారం నుంచి ప్రారంభిం చాలని నిర్ణయించారు. మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో హిందూ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు.

మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పిఏలు వీరయ్య, బాలాజీ, హిందూపురం వినాయక ఉత్సవ సమి తి సభ్యులు, హిందూ సంఘాల నాయకులు హాజరయ్యారు. కోనేరు యొక్క లోతుని పెంచి వాస్తు ప్రకారం అన్ని రకములైన సౌకర్యాలు కల్పిస్తూ అద్భుతమైన కోనేరు నిర్మిస్తామని తెలియజేశారు. అడ్వాన్స్‌డ్ అర్థ డిగ్గింగ్, కెమికల్ బ్లాస్టింగ్ వంటి పద్ధతుల్లో సురక్షితంగా గుడ్డం రంగనాథ స్వామి ఆలయం కోనేరు నిర్మాణ పనులు సెప్టెంబర్‌లో రానున్న వినాయక చవితి లోపల పూర్తి చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ప్రస్తుతం కోనేరు 14 అడుగులు ఉండగా కొండరాయిని బ్లాస్ట్ చేసి మరో పది అడుగులు లోతు చేయడం ద్వారా మొత్తం 24 అడుగులు ఏర్పాటు అవుతుందని చెప్పారు. దీని వల్ల భారీ విగ్రహాల నిమ జ్జనం సులువు గా చేయవచ్చని అన్నారు. అంతేకాకుండా కోనే రుకు కొంత భాగం మెట్ల నిర్మాణం చేస్తా మని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు బిజెపి రమేష్ రెడ్డి, చారుకీర్తి, సురువు రామాంజనేయులు, వైటిపి శ్రీనివాసులు, రాఘవేంద్ర, నిమ్మకాయల రాము, జనసేన మహేష్, టీకే బాబు, ఎన్జీవో సంఘం అధ్య క్షులు నర్సింహులు, గుడ్డం ఆలయం కమిటీ మాజీ చైర్మన్ రాజ్యలక్ష్మి మో హన్, దుర్గా నాని, సితార పవన్ కుమార్, అర్చకులు గోవింద శర్మ, అశోక్ కుమార్, ప్రకాష్, కాంట్రాక్టర్ వైసీ ప్రభాకర్, మున్సిపల్ డిఈ, ఎ ఇ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు